తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

ములుగు | సంపుటి : 02 | సంచిక : 112 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 25 జూన్ 2023 | పేజీలు : 08 | వెల 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## కాంగ్రెస్ పార్టీలో 'గెలుపు'పై
# పెరుగుతున్న ధీమా

- పార్టీ నేతల్లో వెల్లివిరుస్తున్న కొత్త ఉత్సాహం
- గెలుపుపై ఆశలు పెంచుతున్న సర్వేలు

కాంగ్రెస్ పార్టీలో రోజు రోజుకు గెలుపుపై ధీమా పెరుగుతోంది. గడిచిన తొమ్మిదేళ్లుగా నిరాశ, నిస్పృహలతో స్తబ్ధంగా ఉంటూ వచ్చిన ఆ పార్టీ నేతల్లో కొత్త ఉత్సాహం వెల్లివిరుస్తున్నది. కాంగ్రెస్ పార్టీలో రోజు రోజుకు గెలుపుపై ధీమా పెరుగుతోంది. గడిచిన తొమ్మిదేళ్లుగా నిరాశ, నిస్పృహలతో స్తబ్ధంగా ఉంటూ వచ్చిన ఆ పార్టీ నేతల్లో కొత్త ఉత్సాహం వెల్లివిరుస్తున్నది. కర్ణాటక రాష్ట్ర ఎన్నికల ఫలితాలు ఇచ్చిన ఊపు, రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాల్లో జరుగుతున్న పునరేకీకరణ, నేతల్లో వస్తున్న పాజిటివ్ మార్పుతో పార్టీ శ్రేణుల్లో కూడా ఉత్సాహం పెరిగింది.

తెలంగాణ బ్యూరో, జూన్ 24 (తీన్మార్ న్యూస్) :

2



## సహకరించకపోయినా పర్వాలేదు
# అభివృద్ధిని అడ్డుకోకండి

- మంత్రి కేటీఆర్



న్యూఢిల్లీ, జూన్ 24 (తీన్మార్ న్యూస్): సహాయం చేయకపోయినా ఫర్వాలేదు. కనీసం తెలంగాణ అభివృద్ధికి ఆటంకం కలిగించవద్దని రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కె. తారక రామారావు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ వచ్చిన ఆయన రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిశారు. కంటోన్మెంట్‌లో రోడ్ల అభివృద్ధి, స్కైవేల నిర్మాణం తదితర అంశాలపై చర్చించి కేటీఆర్ ఆయనకు వినతిపత్రం సమర్పించారు. రక్షణ మంత్రితో సమావేశం అనంతరం ఆయన ఎంపీలు రంజిత్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మందా జగన్నాథంతో కలిసి తుగ్లక్ రోడ్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

2

# ఢిల్లీకి
## వెళ్లనున్న షర్మిల

- కాంగ్రెస్ ముఖ్య నేతలతో భేటీ?



హైదరాబాద్, జూన్ 24 (తీన్మార్ న్యూస్) : వైఎస్సార్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయబోతున్నారంటూ జోరుగా ఊహాగానాలు, ప్రచారం జరుగుతున్న వేళ ఇందుకు ఊతమిచ్చేలా కీలక పరిణామం చోటుచేసుకుంది. రెండు రోజుల్లో షర్మిల ఢిల్లీకి వెళ్తున్నారనే సమాచారం ఒక్కసారిగా గుప్పుమంది. ఈ పర్యటనలో ఆమె కాంగ్రెస్ ముఖ్యనేతలో భేటీ అవుతారని ప్రచారం జరుగుతోంది.

2

## బీసీ కులాల రూ. లక్ష పథకంపై
# గంగుల కీలక వాఖ్యలు

- ప్రతి నెలా 5వ తేదీ వరకు పరిశీలన
- అదే నెల 15న శాసనసభ్యుల చేతుల మీదుగా ఆర్థికసాయం



2

## సోమేశ్ కుమార్‌పై ఎన్నికల కమిషన్‌కు
# ఫిర్యాదు

- తెలంగాణలో రాచుకుంటున్న ఎన్నికల చిచ్చు



2

## పాఠశాల పిల్లలపై ఒత్తిడి తగ్గించడం కోసం
# ప్రభుత్వం నిర్ణయం



ప్రతి నెల నాలుగవ శనివారం రోజు నో బ్యాగ్ డే

హైదరాబాద్, జూన్ 24 (తీన్మార్ న్యూస్):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ పాఠశాలలలో పిల్లల మంచి భవిష్యత్తు కోసం, పిల్లలపై ఒత్తిడి తగ్గించడం కోసం నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం ప్రతి నెల నాలుగవ శనివారం రోజు నో బ్యాగ్ డే ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈమేరకు పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులను మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడానికి, వారిలోని సృజనాత్మకతను మరింత పెంచడానికి, క్షేత్రస్థాయి సందర్శనలతో పిల్లలకు నాలెడ్జ్ పెంచడానికి నిర్ణయించిన తెలంగాణ విద్యాశాఖ "నో బ్యాగ్ డే" అనే కొత్త కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమం ద్వారా స్కూల్ పిల్లల పుస్తకాల భారాన్ని తగ్గించడం మాత్రమే కాకుండా నో బ్యాగ్ డే రోజున పలు కార్యకలాపాలను పిల్లల తోటి చేయించాలని నిర్ణయం తీసుకుంది.

2

# నార్సింగిలో డ్రగ్స్ కలకలం

డ్రగ్స్ మత్తుతో విద్యార్థి చిత్తు

రంగారెడ్డి, జూన్ 24 (తీన్మార్ న్యూస్):

నార్సింగిలో డ్రగ్స్ కలకలం రేపుతున్నాయి. సన్ సిటీ వద్ద ఓ విద్యార్థి డ్రగ్స్ తీసుకుంటుండగా శనివారం నార్సింగి పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతని వద్ద 5 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్, 14 ఇన్సులిన్ సిరెంజస్, ఓ వెయింగ్ మిషన్ తో పాటు నాలుగు మొబైల్ ఫోన్లను సీజ్ చేశారు. డ్రగ్స్‌తో పట్టుబడిన విద్యార్థి సాకేత్.. ఆంధ్ర ప్రదేశ్, కృష్ణా జిల్లా లోని గన్నవరం నివాసి. బెంగుళూరులో డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు సమాచారం. డ్రగ్స్‌ను రాజేంద్రనగర్ ప్రాంతంలో విక్రయించడానికి వచ్చి పోలీసులకు సాకేత్ పట్టుబడ్డాడు. ఎన్డిపిఎస్ యాక్ట్ కింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. డ్రగ్స్ ఎవరికి విక్రయించడానికి వచ్చాడు. బెంగుళూరులో సాకేత్‌కు డ్రగ్స్ ఎవరు ఇచ్చారు అనే కోణంలో నార్సింగి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# సహకరించకపోయినా పర్వాలేదు

- అభివృద్ధిని అడ్డుకోకండి: మంత్రి కేటీఆర్

న్యూఢిల్లీ, జూన్ 24 (తీన్మార్ న్యూస్):

సహాయం చేయకపోయినా ఫర్వాలేదు. కనీసం తెలంగాణ అభివృద్ధికి ఆటంకం కలిగించవద్దని రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కె. తారక రామారావు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ వచ్చిన ఆయన రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిశారు. కంటోన్మెంట్‌లో రోడ్ల అభివృద్ధి, స్కైవేల నిర్మాణం తదితర అంశాలపై చర్చించి కేటీఆర్ ఆయనకు వినతిపత్రం సమర్పించారు. రక్షణ మంత్రితో సమావేశం అనంతరం ఆయన ఎంపీలు రంజిత్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మందా జగన్నాథంతో కలిసి తుగ్లక్ రోడ్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిని ప్రపంచానికి చాటేలా దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటున్నామని అమరులకు అసలైన నివాళి అభివృద్ధి అన్న నినాదంతో సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలు ప్రారంభించారని చెప్పారు. కోచ్ ఫ్యాక్టరీకి భూమి పూజ, ఆసియాలో అతిపెద్ద హౌసింగ్ వంటివి అందులో ఉన్నాయని అన్నారు. తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని కేంద్ర ప్రభుత్వమే స్వయంగా చెబుతోందని అన్నారు. జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న రాష్ట్రానికి మరింత చేయూతనివ్వాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఐటీ, ఏరోస్పేస్, డిఫెన్స్, ఫార్మా, లైఫ్ సైన్సెస్ ఇలా అన్ని రంగాల్లో అద్భుతమైన ప్రగతితో ముందుకెళ్తున్న హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం సహకరించాలని అనేకసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్ర ప్రభుత్వం నుంచి అందింది గుండు సున్నా అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఈ తొమ్మిదేళ్ల కాలంలో రక్షణ శాఖకు మంత్రులుగా పని చేసే ఐదుగురుని పలుమార్లు కలిశామని గుర్తు చేశారు. దేశంలో జరుగుతున్న ఉద్యోగ కల్పనలో 44 శాతం ఉద్యోగాలు హైదరాబాద్ నుంచేనని చెప్పారు. ప్రపంచంలో ఉత్పత్తి అయ్యే వ్యాక్సిన్ లలో మూడో వంతు హైదరాబాదులోనే తయారవుతూ గ్లోబల్ హబ్‌గా నిలిచిందని అన్నారు. ఇలా శరవేగంగా విస్తరిస్తూ అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో మౌలిక వసతులను ఆ మేరకు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. మౌలిక వసతుల కల్పనలో సహకరించాలని తొమ్మిదేళ్లుగా కేంద్రాన్ని అడుగుతున్నామని, ప్రధాని నుంచి మొదలుపెట్టి ఐదుగురు రక్షణ మంత్రులను పదే పదే అడిగామని గుర్తుచేశారు. అయినా ఇంతవరకు కేంద్రం నుంచి ఎలాంటి సహాయం అందలేదని కేటీఆర్ ఆరోపించారు. వరదల్లో హైదరాబాద్ నగరంలో అతలాకుతలమైన సమయంలో కూడా కేంద్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. సికింద్రాబాద్ జూబ్లీ బస్టాండ్ నుంచి రాజీవ్ రహదారికి కనెక్ట్ చేసే మార్గంలో ఒక 'స్కైవే' నిర్మించాలని ఎప్పటి నుంచో ప్రయత్నిస్తున్నామని అన్నారు. అయితే ఈ స్కై వే నిర్మాణం కోసం మార్గంలో ఉన్న కంటోన్మెంట్ ప్రాంతం నుంచి రక్షణ శాఖకు చెందిన 96 ఎకరాలు అవసరమవుతుందని, అలాగే ప్యాట్నీ సెంటర్ నుంచి నాగ్‌పూర్ హైవే వరకు 18.5 కి.మీ స్కై వే మేర నిర్మించ తలపెట్టిన మరో స్కైవే కోసం 56 ఎకరాల రక్షణశాఖ స్థలం కావాలని కేంద్రాన్ని చాలా కాలంగా కోరుతున్నట్టు చెప్పారు. రక్షణ శాఖ ఇచ్చే స్థలానికి సమాన మొత్తంలో మరోచోట స్థలాన్ని ఇస్తామని చెబుతున్నా సరే కేంద్రం నుంచి స్పందన లేదని అన్నారు.

## పాఠశాల పిల్లలపై ఒత్తిడి తగ్గించడం కోసం ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్, జూన్ 24 (తీన్మార్ న్యూస్) :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ పాఠశాలలలో పిల్లల మంచి భవిష్యత్తు కోసం, పిల్లలపై ఒత్తిడి తగ్గించడం కోసం నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం ప్రతి నెల నాలుగవ శనివారం రోజు నో బ్యాగ్ డే ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈమేరకు పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులను మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడానికి, వారిలోని సృజనాత్మకతను మరింత పెంచడానికి, క్షేత్రస్థాయి సందర్శనలతో పిల్లలకు నాలెడ్జ్ పెంచడానికి నిర్ణయించిన తెలంగాణ విద్యాశాఖ "నో బ్యాగ్ డే" అనే కొత్త కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమం ద్వారా స్కూల్ పిల్లల పుస్తకాల భారాన్ని తగ్గించడం మాత్రమే కాకుండా నో బ్యాగ్ డే రోజున పలు కార్యకలాపాలను పిల్లల తోటి చేయించాలని నిర్ణయం తీసుకుంది. పాఠశాల విద్యాశాఖకు చెందిన స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఒకటవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థుల కోసం మొత్తం విద్యా సంవత్సరంలో 10 నో బ్యాగ్ డే లను నిర్ణయించింది. ఆ రోజులలో వారు చేపట్టాల్సిన కార్యక్రమాలను పేర్కొంది. వీటిలో 28 రకాల కార్యకలాపాలు ఉండగా వాటిని వారి సామర్థ్యాన్ని బట్టి ఉపయోగించుకునే అవకాశం కూడా ఇస్తుంది. ఇక నో బ్యాగ్ డే రోజున విద్యార్థులు చేపట్టవలసిన కార్యకలాపాల విషయానికి వస్తే మ్యూజియంలు, చారిత్రక ప్రదేశాలు, గ్రామపంచాయతీలు వంటి కార్యాలయాలను సందర్శించడం చేయనున్నారు. సైన్స్ ప్రయోగాలు, డూడ్లింగ్, మోడల్ ఎలక్షన్స్, మోడల్ అసెంబ్లీ వంటి ఇండోర్ కార్యకలాపాలు, అంతేకాకుండా పాఠశాలలోనే వివిధ విషయాలను నేర్చుకోవడం వంటి అంశాలు ఇందులో ఉన్నాయి. ప్రైమరీ కేటగిరిలో 1, 2 వ తరగతి చదివే విద్యార్థులకు ఫ్యామిలీ గురించి మాట్లాడాల్సి ఉంటుంది. కుటుంబంలోని వ్యక్తుల మాదిరిగా యాక్ట్ చేయాల్సి ఉంటుంది. దీని వల్ల పిల్లల్లో భయం పోయి కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుతాయి. వారిలో సృజనాత్మక శక్తి పెరిగేలా ఫ్యామిలీ లోని ఒక వ్యక్తి యొక్క బొమ్మ గియ్యవలసిన ఉంటుంది. 3 నుంచి 5వ తరగతి చదివే విద్యార్థులకు వివిధ వృత్తులలో ఉపయోగించే పనిముట్లను డ్రాయింగ్ గీయవలసి ఉంటుంది. వారికి నచ్చిన వృత్తి గురించి మాట్లాడవలసి ఉంటుంది. ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివే పిల్లలకు ఫ్యామిలీ బడ్జెట్ ను విశ్లేషించడం, ఫీల్డ్ విజిట్ చేయడం, అవుట్ డోర్ మరియు ఇండోర్ యాక్టివిటీస్ ఉంటాయి. అంతేకాదు సెకండరీ స్కూల్ విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కు సంబంధించిన అనేక అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో వీటిని తప్పనిసరి చేస్తున్నట్టు తెలంగాణా విద్యా శాఖ పేర్కొంది. ప్రభుత్వ నిర్ణయం బాగున్నా పిల్లల్లో సృజన పెంచటం కోసం ఈ ప్రయత్నం ఏ మేరకు సఫలం అవుతుందో వేచి చూడాలి.

## మరో మెడికో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం..?

**వరంగల్, జూన్ 24 (తీన్మార్ న్యూస్):** వరంగల్ జిల్లాలో మరో మెడికో విద్యార్థిని శనివారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం కలకలం రేపుతోంది. కేఎంసీలో పీజీ సెకండ్ ఇయర్ చదువుతున్న లాస్య నిద్రమాత్రలు మింగి బలవన్మరణానికి యత్నించింది. వెంటనే విద్యార్థినిని ఎంజీఎంకు తరలించగా వైద్యులు చికిత్స అందజేస్తున్నారు. ఇప్పటికే సీనియర్ విద్యార్థి సైఫ్ వేధింపులతో మెడికో ప్రీతి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఆ ఘటన మరువక ముందే మరో విద్యార్థిని ఆత్మహత్యకు యత్నించడం తీవ్ర సంచలనం రేపుతోంది. ఈ ఘటనపై కేఎంసీ ప్రిన్సిపల్ మోహన్‌దాస్ మాట్లాడుతూ మెడికో విద్యార్థినిది ఆత్మహత్యాయత్నం కాదని స్పష్టం చేశారు. విద్యార్థిని లాస్య చాలా కాలంగా మైగ్రేన్‌తో బాధపడుతున్నారని.. దానికి సంబంధించి మెడిసిన్ వాడుతున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఈరోజు ఉదయం మైగ్రేన్‌కు సంబంధించిన మెడిసిన్‌ను రెండు సార్లు వేసుకోవడంతో తోటి స్నేహితులు ఆస్పత్రికి తీసుకొచ్చినట్లు చెప్పుకొచ్చారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి బాగుందని తెలిపారు. సీనియర్ విద్యార్థులు వేధింపులు ఏమీ లేవని మోహన్ దాస్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో "గెలుపుపై" పెరుగుతున్న ధీమా

- పార్టీ నేతల్లో వెల్లివిరుస్తున్న కొత్త ఉత్సాహం
- గెలుపుపై ఆశలు పెంచుతున్న సర్వేలు

తెలంగాణ బ్యూరో, జూన్ 24 (తీన్మార్ న్యూస్) :

కాంగ్రెస్ పార్టీలో రోజు రోజుకు గెలుపుపై ధీమా పెరుగుతోంది. గడిచిన తొమ్మిదేళ్లుగా నిరాశ, నిస్పృహలతో స్తబ్ధంగా ఉంటూ వచ్చిన ఆ పార్టీ నేతల్లో కొత్త ఉత్సాహం వెల్లివిరుస్తున్నది. కాంగ్రెస్ పార్టీలో రోజు రోజుకు గెలుపుపై ధీమా పెరుగుతోంది. గడిచిన తొమ్మిదేళ్లుగా నిరాశ, నిస్పృహలతో స్తబ్ధంగా ఉంటూ వచ్చిన ఆ పార్టీ నేతల్లో కొత్త ఉత్సాహం వెల్లివిరుస్తున్నది. కర్ణాటక రాష్ట్ర ఎన్నికల ఫలితాలు ఇచ్చిన ఊపు, రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాల్లో జరుగుతున్న పునరేకీకరణ, నేతల్లో వస్తున్న పాజిటివ్ మార్పుతో పార్టీ శ్రేణుల్లో కూడా ఉత్సాహం పెరిగింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో సగం స్థానాలను కైవసం చేసుకోవడంతో పాటు రెండు లేక మూడు స్థానాల్లో ముక్కోణ పోటీలో అదృష్టాన్ని పరీక్షించుకుంటామని ఆ పార్టీ నేతలు ధీమాగా చెబుతున్నారు. ఇటీవల కొన్ని సంస్థలు చేసిన సర్వేల్లో వెల్లడైనట్లుగా చెబుతున్న ఫలితాలు కూడా కాంగ్రెస్ పార్టీలో ధీమాను పెంచాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో 13 అసెంబ్లీ స్థానాలు ఉండగా ఒకే ఒక్క స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు. మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు చెందిన మాజీ మంత్రి డి శ్రీధర్‌బాబు విజయం సా?ధించగా, హుజూరాబాద్ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. మిగతా 11 అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మరో ఆరు నెలల్లోపే ఎన్నికలు జరగాల్సి ఉండగా రాష్ట్రంలో వేగంగా మారుతున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో కూడా పరిస్థితులు మారుతున్నాయి. బీఆర్ఎస్ రాష్ట్రంలో రెండు టర్మ్‌ల పాలన పూర్తి చేసుకోనున్న నేపథ్యంలో ప్రజల్లో కొంత అసంతృప్తి రేకెత్తింది. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూంల ఇళ్ల పథకాలు అమలు చేయకపోవడం, దళితబంధు హుజూరాబాద్‌కు మాత్రమే సంపూర్ణ స్థాయిలో ఇచ్చి మిగతా నియోజకవర్గాల్లో పూర్తిస్థాయిలో అమలు చేయకుండా పరిమిత కోటా విధించి ప్రకటనలతోనే కాలయాపన చేస్తుండడం, ఉద్యోగాల భర్తీలో జాప్యం, రైతుల రుణాలను మాఫీ చేయకపోవడం తదితర కారణాలతో ప్రజల్లో కొంత అసంతృప్తి కనిపిస్తోంది. ఇటీవల ప్రకటించిన బీసీలకు లక్ష రూపాయల సహాయం కూడా అన్ని కులాలకు వర్తింపజేయక పోవడం అసంతృప్తిని మరింత రాజేస్తున్నది. ఈ అసంతృప్తికి తోడు ఎమ్మెల్యేల పనితీరు, ప్రజలతో మమేకం కాకుండా వారు అధికారంతో వ్యవహరిస్తున్న తీరు కూడా వారిపట్ల, పార్టీ పట్ల వ్యతిరేకత పెరగడానికి దోహదం చేస్తున్నది. బీజేపీ జిల్లాలో పట్టణాలలోని యువతను, విద్యావంతులను కొంత ప్రభావితం చేసినా గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా ఆ పార్టీకి గట్టి పట్టు పెరగలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపు వచ్చింది. తెలుగుదేశం, బీఆర్ఎస్ అధికారంలో ఉన్న కాలం మినహా మిగతా కాలమంతా కాంగ్రెస్ పార్టీ నేతలే పాలించడం, గ్రామీణ ప్రాంతాల్లో ఆ పార్టీ గట్టి పునాదులతో వేళ్లానుకొని ఉండడంతో పడిపోయిన ఆ పార్టీ తిరిగి వెంటనే లేచే పరిస్థితి వచ్చింది. జిల్లాలోని 13 అసెంబ్లీ స్థానాల్లో మంథనితో పాటు పెద్దపల్లి, రామగుండం, ధర్మపురి, జగిత్యాల నియోజకవర్గాలలో పార్టీ అభ్యర్థులు తప్పక విజయం సాధిస్తారని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంలో మారుతున్న బీఆర్ఎస్ రాజకీయాలు కాంగ్రెస్‌కు ఊపునిస్తున్నాయి. ఇప్పటికే రెండుసార్లు పరాజయం పాలైన కాంగ్రెస్ అభ్యర్థి అక్కడ పక్కా విజయం సాధిస్తారని, పార్టీ నేతలే కాకుండా ఇతరులు కూడా వ్యాఖ్యానిస్తున్నారు. కోరుట్ల, హుస్నాబాద్, మానకొండూర్, చొప్పదండి నియోజకవర్గాల్లో జరిగే ముక్కోణపు పోటీలో కనీసం రెండు స్థానాలు గెల్చుకునే అవకాశాలు తమకే ఉన్నాయని కాంగ్రెస్ నేతలు గట్టి నమ్మకాన్ని ప్రదర్శిస్తున్నారు.



# ఢిల్లీకి వెళ్లనున్న షర్మిల

కాంగ్రెస్ ముఖ్య నేతలతో భేటీ?

హైదరాబాద్, జూన్ 24 (తీన్మార్ న్యూస్) :

వైఎస్సార్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయబోతున్నారంటూ జోరుగా ఊహాగానాలు, ప్రచారం జరుగుతున్న వేళ ఇందుకు ఊతమిచ్చేలా కీలక పరిణామం చోటుచేసుకుంది. రెండు రోజుల్లో షర్మిల ఢిల్లీకి వెళ్తున్నారనే సమాచారం ఒక్కసారిగా గుప్పుమంది. ఈ పర్యటనలో ఆమె కాంగ్రెస్ ముఖ్యనేతలతో భేటీ అవుతారని ప్రచారం జరుగుతోంది. కాగా వైఎస్ షర్మిల ఇప్పటికే కార్ణటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో పలుమార్లు భేటీ అయిన విషయం తెలిసిందే. ఢీకేతో భేటీ అయిన మరుసటి రోజే వైఎస్ఆర్టీపీని కాంగ్రెస్‌లో విలీనం చేసే అంశంపై కాంగ్రెస్ అధిష్ఠానం, షర్మిల మధ్య చర్చలు జరిగినట్లుగా వార్తలు గుప్పుమన్న విషయం తెలిసిందే. ఏపీలో షర్మిల సేవలను వాడుకునేందుకు వీలుగా వైఎస్ఆర్టీపీని కాంగ్రెస్‌లో విలీనం చేయాలంటూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ప్రతిపాదించారని విలీనానికి షర్మిల ఇష్టపడలేదనే వార్తలు వచ్చాయి. విలీనం లేదా పొత్తు ప్రతిపాదనలపై అటు హైకమాండ్, ఇటు షర్మిలకు మధ్య సమన్వయకర్తగా శివకుమార్ వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, మర్యాదపూర్వకంగానే ఈ భేటీ జరిగిందని షర్మిల చెప్పారు. కాగా ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు పూర్వవైభవం సాధించే దిశగా వీరిద్దరి మధ్య కీలక చర్చలు జరిగాయని పరిశీలకులు భావిస్తున్నారు. ఏపీ కాంగ్రెస్‌లో క్రియాశీలక పాత్ర పోషించేందుకు షర్మిల అంగీకరిస్తే, ప్రస్తుతం వైఎస్ఆర్టీపీలో ఉన్న చాలా మంది నేతలు మళ్లీ సొంతగూటికి వచ్చే అవకాశాలు లేకపోలేదని భావిస్తున్నారు.

**తెలంగాణలో భవిష్యత్ అంటున్న షర్మిల..**

షర్మిలను పార్టీలో చేర్చుకుని పొగొట్టుకున్న చోటే వెతుక్కోవాలని హస్తం పార్టీ తలపిస్తోంది. కానీ షర్మిల మాత్రం తన భవిష్యత్తు తెలంగాణతోనేనని ఇదివరకే కుండబద్దలుకొట్టినట్టు చెప్పారు. తన చివరి శ్వాస వరకూ తెలంగాణ బిడ్డగా తెలంగాణ కోసం పోరాడుతూనే ఉంటానన్నారు. ఊహాజనిత కథలు కల్పిస్తూ తనకు, తెలంగాణ ప్రజలకు మధ్య అగాథాన్ని సృష్టించే విఫలయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. పనిలేని పసలేని దార్శనికులకు తాను చెప్పేది ఒకటేనని, తన రాజకీయ భవితపైన పెట్టే దృష్టిని.. సమయాన్ని కేసీఆర్ పాలనపైన పెట్టాలన్నారు. కేసీఆర్ పాలనలో సర్వనాశనమైపోతున్న తెలంగాణ భవితపైన దృష్టి పెట్టాలని, కేసీఆర్ కుటుంబ అవినీతిని ఎండగట్టాలని సూచించారు. షర్మిల కాంగ్రెస్‌లో చేరితే ఆమె సేవలను ఏపీలో వినియోగించుకుంటామంటూ ఆ పార్టీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ఖండించారు.

# బీసీ కులాల రూ. లక్ష పథకంపై గంగుల కీలక వాఖ్యలు

- ప్రతి నెలా 5వ తేదీ వరకు పరిశీలన
- అదే నెల 15న శాసనసభ్యుల చేతుల మీదుగా ఆర్థికసాయం

హైదరాబాద్, జూన్ 24 (తీన్మార్ న్యూస్):

బీసీ కులాలకు రూ. లక్ష ఆర్థిక సాయం పథకంపై కీలక విషయాలను వెల్లడించారు తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్. బీసీ వృత్తులకు లక్ష రూపాయల ఆర్థికసాయం కోసం 5,28,862 దరఖాస్తులు వచ్చినట్లు గంగుల చెప్పారు. ఇందులో బీసీ-ఏ కేటగిరీ నుంచి 2,66,001, బీసీ-బీ నుంచి 1,85,136, బీసీ-డీ నుంచి 65,310 దరఖాస్తులతో పాటు ఎంబీసీలు 12,415 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఈ దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన ప్రారంభమైందని మంత్రి తెలిపారు. క్రమ సంఖ్య ప్రకారం ప్రక్రియ జరుగుతుందన్నారు. ప్రతి నెలా 5వ తేదీ వరకు పరిశీలన పూర్తయిన వారికి అదే నెల 15వ తేదీన స్థానిక శాసనసభ్యుల చేతుల మీదుగా ఆర్థికసాయం అందిస్తామని మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. మార్గదర్శకాల విషయానికొస్తే.. రూ.లక్ష ఆర్థిక సహాయం అందించడంపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే మార్గదర్శకాలు జారీచేసింది. ఎంపిక చేసిన లబ్ధిదారులకు వరుస క్రమం(సీరియల్ నంబరు) ఆధారంగా సాయం పంపిణీ జరుగుతుందని స్పష్టం చేసింది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆమోదంతో అన్ని జిల్లాల కలెక్టర్లు ప్రతి నెలా వరుస క్రమంలో ఎంపిక జాబితాలు సిద్ధంచేసి, ఆ వివరాలు వెబ్‌సైట్‌తోపాటు మండల స్థాయి కార్యాలయాలు, గ్రామ పంచాయతీలలో అందుబాటులో ఉంచాలని ఆదేశించింది.

మండల స్థాయిలో దరఖాస్తుల పరిశీలన జూన్ 26 నాటికి పూర్తిచేసి అర్హుల జాబితాను సంబంధిత జిల్లా బీసీ సంక్షేమాధికారులకు పంపించాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలు ఇచ్చింది. అర్హులను ఎంపికచేసే సమయంలో అత్యంత పేదలు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, అత్యంత వెనుకబడిన వర్గాలు (ఎంబీసీ)లకు మొదట ప్రాధాన్యమివ్వాలని సూచించింది. లబ్దిపొందే కులాల విషయానికొస్తే... బీసీలకు లక్ష రూపాయలు పథకం కింద 1. నాయూ బ్రాహ్మణులు, 2. రజక, 3. సగర లేదా ఉప్పర, 4. కుమ్మరి లేదా శాలివాహన, 5. గోల్డ్‌స్మిత్, 6. కంసాలి, 7. వడ్రంగి, శిల్పులు, 8. వడ్డెర, 9. కమ్మరి, 10. కంచరి, 11. మేదర, 12. కృష్ణ బలిజ పూసల, 13. మేర (టైలర్స్), 14. అరె కటిక, 15. ఎంబీసీ కులాలు ఉన్నాయి. 36 కులాలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చింది. వీరిలో దాసరి, దొమ్మర, జంగం, పాములు, పర్తి, పెద్దమ్మవండ్లు, వీరముష్టి, గుడల, కంజర, రెడ్డిక, మందుల, బుక్క అయ్యవారు, రాజన్న వంటి కులాలు ఉన్నాయి.



# సోమేశ్ కుమార్‌పై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు

- తెలంగాణలో రాచుకుంటున్న ఎన్నికల చిచ్చు

హైదరాబాద్, జూన్ 24 (తీన్మార్ న్యూస్):

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల వేడి క్రమంగా రాజుకుంటోంది. ఈ ఏడాది చివరి నాటికి కొత్త ప్రభుత్వం ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికార భారత్ రాష్ట్ర సమితి ప్రచార కార్యక్రమాలపై దృష్టి సారిస్తోంది. అభివృద్ధి, సంక్షేమ పథకాలపై గురి పెట్టింది. వరుసగా మూడోసారి అధికారంలోకి రావడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటోంది. అటు కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ ఎన్నికలకు సమాయాత్తమౌతోన్నాయి. బీఆర్ఎస్‌కు ధీటుగా వ్యూహాలను రూపొందిస్తోన్నాయి. ఇప్పటికే అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ బహిరంగ సభలో ప్రసంగించారు. మున్ముందు మరిన్ని కార్యక్రమాలకు ఆమె హాజరు కానున్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ పరిస్థితుల్లో బీజేపీ తెలంగాణ రాష్ట్ర శాఖ నాయకులు మరో అడుగు ముందుకేశారు. ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, కేసీఆర్ సలహాదారు సోమేష్ కుమార్‌పై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ధర్మేంద్ర శర్మకు లేఖ రాశారు. సోమేష్ కుమార్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. వ్యవస్థలను తారుమారు చేయడంలో దిట్టగా అభివర్ణించారు. పదవీ విరమణ పొందిన అధికారులు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనడాన్ని నిషేధిస్తూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను రూపొందించిందని, సోమేష్ కుమార్ వీటిని యథేచ్ఛగా ఉల్లంఘిస్తోన్నారని పేర్కొన్నారు. అధికారుల బదిలీలు, పోస్టింగుల వంటి కార్యకలాపాల్లో పాల్గొంటోన్నారని, ఇది అడ్మినిస్ట్రేషన్ ప్రొసీజర్స్‌కు భిన్నమని చెప్పారు.

అధికారులను బదిలీ చేయించడం, వారిని ఎక్కడ.. ఏ స్థానాల్లో అపాయింట్ చేయాలనే విషయాలపై ప్రభుత్వ సలహాదారు హోదాలో సోమేష్ కుమార్ ఆదేశాలను జారీ చేయడం సరి కాదని అన్నారు. 2015లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా పని చేసిన సమయంలో జీహెచ్ఎంసీ పరిధిలోని 24 అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల జాబితా నుంచి లక్షలాది పేర్లను అక్రమంగా తొలగించారని ఆరోపించారు. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సౌత్ జోన్‌లో ఎస్ఐ మొదలుకుని, స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్స్, లా అండ్ ఆర్డర్ ర్యాంక్ ఉద్యోగులు సంవత్సరాల తరబడి పని చేస్తోన్నారని, ప్రభుత్వం వారిని బదిలీ చేయట్లేదని బీజేపీ నాయకులు.. ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. నిబంధనల ప్రకారం.. బదిలీలు జరగట్లేదని పేర్కొన్నారు.

# అశ్వనాయనాల మధ్య మాజీ ఎంపీటీసీ కందుల బిక్షమయ్య అంత్యక్రియలు



వలిగొండ, జూన్ 24(తీన్మార్ న్యూస్): వలిగొండ మండల పరిధిలోని చిత్తాపురం గ్రామంలో చిత్తాపురం మాజీ ఎంపీటీసీ కందుల బిక్షమయ్య బండి పై నుండి జారిపడి తలకు బలమైన దెబ్బ తగలడంతో గాంధీ హాస్పిటల్ చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 6 గంటలకు మరణించారు. ఈరోజు చిత్తపురం గ్రామంలో గ్రామ ప్రజలు బంధువుల నడుమ అంతక్రియలు వారి కొడుకులు నిర్వహించారు.

# ఆన్‌లైన్ క్విజ్ కాంపిటేషన్‌ను విజయవంతం చేయండి

- కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోరే జగదీష్ రావు



యాచారం, జూన్ 24(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం లోని యువకులను ప్రోత్సహించడం కోసం, రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ కాంపిటీషన్ లో యువత పాల్గొని విజయవంతం చేయాలని, పేర్లు నమోదు చేసుకోవాలని యాచారం కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోరే జగదీష్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. రాజీవ్ గాంధీ యూత్ క్విజ్ కాంపిటీషన్ లో 16 నుండి 35 ఏళ్ల వయస్సు ఉన్న వారు అర్హులని, రిజిస్ట్రేషన్ చివరి తేదీ జూలై 1, 2023, పరీక్షా నిర్వహణ తేది జూలై 2, 2023న ఉంటుం దన్నారు. హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలోని యువకులను ప్రోత్సహించడం కోసం రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 7661899899 నెంబరు కు మిస్డ్ కాల్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు కోసం వెబ్ సైట్ rajivgand-hiyouthquiz.com లేదా 8142903456, 8142803456 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



- ఎబివిపి రాష్ట్ర వర్కింగ్ కమిటి సభ్యులు కందడి శ్రీరామ్

ఇబ్రహీంపట్నం, జూన్ 24(తీన్మార్ న్యూస్): విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి అని రంగారెడ్డి జిల్లా డిఈఓ కార్యాలయం ముందు ఎబివిపి రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు కందడి శ్రీరామ్ ఆద్వర్యం లో శనివారం రోజు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు కందడి శ్రీరామ్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మన ఊరు మన బడి కార్యక్రమం, పేరిట పెండింగ్‌లో ఉన్న పనులను జరిగేలా చూడాలని, ప్రైవేటు పాఠశాలలు విద్యను వ్యాపారంగా మలుచుకుని పేద విద్యార్థులను మోసం చేస్తున్నారని, సరైన గుర్తింపులు లేకుండా చాలా పాఠశాలలు నడుస్తున్నాయని, కార్పొరేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ పేద విద్యార్థులను మోసంచేస్తున్నారన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి, పాఠశాలలలో భోధన భోదనోతర ఉపాధ్యాయ ఖాళీలతో ఇబ్బందులు పడుతున్నరు, జిల్లా వ్యాప్తంగా ఉన్న హాస్టళ్ళలో మౌలిక వసతులు కల్పించాలని, విద్యారంగ సమస్యల పరిష్కరించాలని, జూన్ 26న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ కు పిలుపు నివ్వడంతో విజయవంతం చెయాలని అన్నారు. మన ఊరు మనబడి పరుతో పెండింగ్ లో ఉన్న పనులని పూర్తీ చేయాలి. అనుమతులు లేని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి. నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసులు చేస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలి. ప్రైవేటు పాఠశాలల పేర్ల చివర, కాన్వెంట్, ప్లే, కాన్సెప్ట్ టాలెంట్, బ్లూమ్స్, టెక్నో లాంటి తోక పేర్లను తొలగించాలి. ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, దుస్తువుల పేరుతో జరిగే వ్యాపారాన్ని అరికట్టాలి. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళిగా ఉన్న ఉపాధ్యాయ పోస్టలను భర్తీ చేయాలి. సాంఘిక సంక్షేమ హాస్టళ్ళలో మౌలిక వసతులు కల్పించాలి అని ప్రత్యేకంగా డిమాండ్ చేసారు. ఈ యొక్క కార్యక్రమం లో ఎబివిపి వీరపట్నం జిల్లా కన్వీనర్ మళ్ళకేడి సాయి చరణ్, శంషాబాద్ జిల్లా కన్వీనర్ చాకలి మహేష్, ప్రదీప్, మణికంత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణా, ఎబివిపి నాయకులు పవన్, జగదీశ్, మనీష్, శివ, పవన్, భారత్ అఖిల్, వినోద్, సునీల్ చరణ్ దీప్, సాయి తదితరులు పాల్గోన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ వారి ఆధ్వర్యంలో

# రక్త దాన శిబిరం





- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏసీపి వెంకటరెడ్డి

భువనగిరి, జూన్ 24(తీన్మార్ న్యూస్): జిల్లాలోనీ స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్షులు సద్ది వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి ఏసీపి వెంకట్ రెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్నిదానల కన్నా రక్త దానం చాలా గొప్పది అని అన్నారు. ఈ కార్యక్రమం చేపట్టిన రోటరీ క్లబ్ వారికి ప్రత్యేకంగా అభినందించారు. శిబిరంలో దాదాపు 70మంది రక్త దానం చేసారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్షులు సద్ది వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఫక్కిరు కొండల్ రెడ్డి, సభ్యులు రాఘవేంద్ర, కావ్య, బుచ్చిరెడ్డి, లక్ష్మి నర్సింహా రెడ్డి, జంపాలా అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన పటేల్ రమేష్ రెడ్డి



సూర్యాపేట టౌన్, జూన్ 24(తీన్మార్ న్యూస్): ఇటీవల బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసిన సీనియర్ నాయకులు, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా నివాసం లో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి వారిని కలసి పార్టీలోకి రావాలని సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ లో నిజమైన ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వకుండా మంత్రి జగదీష్ రెడ్డి తెలంగాణ ద్రోహులకు పదవులు ఇచ్చారని విమర్శించారు. తెలంగాణ సెంటిమెంట్ తో సూర్యాపేట నుండి రెండుసార్లు శాసన సభ్యునిగా గెలిచి ఆస్తులు కూడబెట్టరని, వేల విద్యార్థుల బలిదానాలకు చెలించి సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని అన్నారు. నిజమైన ఉద్యమకారులకు గుర్తింపుని ఇస్తామని ఇటీవల హైదరాబాద్ లో యూత్ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసిందని తెలిపారు. సూర్యాపేట ప్రాంతంలో జలహారతులు పడుతూ, సాగునీరు తామే తెచ్చామని జగదీష్ రెడ్డి చెబుతున్నారని, కాని నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నిర్మించింది కాంగ్రెస్ అని, మూసి ప్రాజెక్టు నిర్మించింది కాంగ్రెస్ అని ఆయన చెప్పారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో జలయజ్ఞం కార్యక్రమంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా సూర్యాపేట ప్రాంతంలో లక్షల ఎకరాలకు సాగునీరు అందించింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే నని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి చేరిన నాయకులకు సముచిత గౌరవం, ప్రాధాన్యత ఇస్తామని పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారని, పాత మిత్రులైన నాయకులకు సాదర స్వాగతం పలుకుతున్నామని చెప్పారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో 50 వేల ఓట్లకు తగ్గకుండా కాంగ్రెస్ పార్టీ గెలుస్తుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో శనగాని రాంబాబు గౌడ్, నేరెళ్ళ మధు, నాగిరెడ్డి, భాషపంగు భాస్కర్, గోపగాని గిరి లతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవం



- పద్మశాలి హక్కుల సాధనకు మరో పోరాటానికి సిద్ధం కావాలి
- జిల్లా అధ్యక్షుడు చిరందాస్ ధనుంజయ

భువనగిరి టౌన్,జూన్ 24(తీన్మార్ న్యూస్): విద్యా ఉద్యోగ రాజకీయాల్లో అత్యంత వెనుకబడ్డ పద్మశాలిల హక్కుల సాధనకు మరో పోరాటానికి సిద్ధం కావాలని యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చిరందాస్ ధనుంజయ పిలుపునిచ్చారు. శనివారం జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా చిరందాస్ ధనంజయ్య సమక్షంలో పూర్తిస్థాయి సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యనిర్వాహక అధ్యక్షులుగా తడుక రమేష్, ఉపాధ్యక్షులుగా అల్లే బాల్ లింగం, అంకం మురళి, వల్లందాస్ ఆదినారాయణ, కైరం కొండ సుదీర్, కట్కం వెంకటేష్, బేతి రాములు, ప్రధాన కార్యదర్శిగా రాపోలు వీర మోహన్, కార్యదర్శులుగా కాటబత్తుల గంగేశ్వర్, గజం సత్యనారాయణ, ఐటి పాముల రవీందర్, చిందం ప్రకాష్, కైరంకొండ నాగభూషణం, అంకం పాండు, ఆర్గనైజే ఆర్గనైజేషన్ సెక్రటరీగా చిట్టిపోల్ శ్రీధర్, ప్రచార కార్యదర్శిగా గుజ్జ అశోక్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చిరందాస్ ధనంజయ్య నూతన కార్యవర్గాన్ని పూలమాలతో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలి హక్కుల సాధనకు పద్మశాలి సంఘీటితంగా పోరాడి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈనెల 28న జిల్లా కేంద్రంలో నూతన పద్మశాలి సంఘం కార్యాలయ ప్రారంభోత్సవం, నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం జరుపుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బింగి బిక్షపతి, మాజీ అధ్యక్షులు చుంచు నాగభూషణం, మాజీ జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశం, పెంట బాలరాజ్, గుర్రం శ్రీనివాస్, కుల సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నందివనపర్తి గ్రామంలో పెద్దమ్మతల్లి, గంగమ్మతల్లి ప్రథమ వార్షికోత్సవం



యాచారం, జూన్ 24(తీన్మార్ న్యూస్): పెద్దమ్మతల్లి, గంగమ్మతల్లి ప్రథమ వార్షికోత్సవం యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్దమ్మతల్లి, గంగమ్మతల్లి దేవాలయాల ప్రథమ వార్షికోత్సవం పురస్కరించుకొని శనివారం హెూమం, అభిషేకం, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ రవీందర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొంగళ్ళ జోగిరెడ్డి, వార్డు సభ్యులు మేకం శంకర్, కొండూరు రామనాథం, ఓరుగంటి రాధిక, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు, ముదిరాజు సంఘం ప్రధాన కార్యదర్శి గుణమోని గణేష్, కులపెద్దలు, మహిళలు తధితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్స్ సమస్యలను పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి. ప్రవీణ్ ఎస్సిడిడి వినతి అందజేత



ఖమ్మం జిల్లా ప్రతినిధి, జూన్ 24(తీన్మార్ న్యూస్): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ డిడి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, అధికారుల ద్వారా పర్యవేక్షణ చేయించాలని విద్యార్థులకు అందించేటువంటి నోట్ పుస్తకాలను చెద్దర్లను కార్పెట్లను పెట్టెలను తొందరగా విద్యార్థులకు అందించాలని, మెనూ ప్రకారం వార్డెన్లు నాణ్యమైన భోజనాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని నగరంలో ఉన్న ఎన్ఎస్పి క్యాంపులో ఉన్న బాయ్స్ హాస్టల్ కి ప్రహరీ గోడ నిర్మించాలని, పలు సమస్యల పైన అందజేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు వీరేందర్, తరుణ్, శరత్, శ్యామ్, తదితరులు పాల్గొన్నార్ణు

# నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేసిన రాజు గౌడ్



తుర్కపల్లి, జూన్ 24(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి డొంకెన రాజు గౌడ్ శనివారం నోటు పుస్తకాలను పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని మంచి పేరును తీసుకురావాలని అన్నారు. నేను కూడా తుర్కపల్లి ఉన్నత పాఠశాలలో చదువుకొని నాకు ఉన్నంత లో విద్యార్థులకు సహాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందని, మీరు కూడా భవిష్యత్తులో పేద విద్యార్థులకు సహాయం అందించాలని కోరారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పదవ తరగతి లో తుర్కపల్లి మండల మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థికి పదివేల రూపాయల బహుమతిని అందజేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, ఎలుగల భాను, కందుకూరి వేణు, ఆకుల భాను, శివ, సోమల రాము, తదితరులు పాల్గొన్నారు.

# గొంగిడి దంపతులకు కృతజ్ఞతలు



రాజాపేట, జూన్ 24(తీన్మార్ న్యూస్): తమకు ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బాధ్యతలు అప్పగించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలని మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, డైరెక్టర్ మర్ల నాగరాజు తెలిపారు. ఆలేరు మార్కెట్ చైర్మన్ గా డైరెక్టర్గా ధ్రువీకరణ పత్రాలు అందుకున్న సందర్భంగా శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమపై నమ్మకంతో పదవీ బాధ్యతను అప్పగించినందుకు ఎంతో రుణపడి ఉంటామని, ఈ పదవి తనకు రావడానికి పూర్తి సహకారాన్ని అందించిన మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఆలేరు ప్రాంత రైతుల అభివృద్ధి కోసం పూర్తి శాయశక్తుల పని చేస్తానని పేర్కొన్నారు. తమకు పదవి రావడం కోసం ప్రత్యక్షంగా పరోక్షంగా కృషి చేసిన మండల, నియోజకవర్గ బిఆర్ఎస్ నేతలకు రుణపడి ఉంటామని తెలియజేశారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తో పాటు డైరెక్టర్ మర్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా. కల్లేపల్లి నరేష్‌ని గెలిపించండి





- ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుల పిలుపు
- నూతన కార్యాలయం ప్రారంభం

**సూర్యాపేట టౌన్, జూన్ 24(తీన్మార్ న్యూస్):**

వచ్చే ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ సూర్యాపేట నియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ కల్లేపల్లి నరేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డిడ్డి సుధాకర్, ఆమ్ ఆద్మీ నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ ఎండీ అఫ్జల్ లు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని వినాయక నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు సైనికుల్లా పని చేయాలని, ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాలలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రజలకు ఏవిధంగా అవినీతి రహిత పరిపాలన అందిస్తుందో తెలంగాణ రాష్ట్రంలో కూడ అవినీతి రహిత పరిపాలన అందిస్తూ ప్రజలందరికి సమానంగా ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించేలా కృషి చేస్తామని చెప్పారు. నిరుపేదలకు అండగా ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలో దేశంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సూర్యాపేట జిల్లా ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లకు తగిన బుద్ధి చెప్పి బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలను ఓడించి ఆప్ పార్టీ ని ఢిల్లీ, పంజాబ్ తరహాలో పార్టీ ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు మాసీద్, కుత్బుద్దీన్, మహీందర్, చింతమళ్ళ కల్యాణి, జనార్దన్, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## విమలక్క పై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలి

**రాజాపేట, జూన్ 24(తీన్మార్ న్యూస్):**



అరుణోదయ కళాకారుని ప్రజా ఉద్యమ పోరాట వనిత విమలక్క పై ములుగు పోలీసులు పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించు కోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బోళ్ల కొండల్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ములుగు జిల్లాలో విమలక్క పై కేసు పెట్టడం సరైన చర్య కాదని ప్రజా ఉద్యమకారులపై ప్రభుత్వ చర్య అణిచివేత ధోరణిలా ఉందని తెలిపారు. విమలక్క తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజా సంఘాలతో కలిసి తన పాటలతో ప్రజలను ఎంతో చైతన్య పరిచి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన వంతు కృషి చేశారని గుర్తు చేశారు. ఇలాంటి విమలక్క తో పాటు పలువురు పై పెట్టిన కేసులను ప్రభుత్వం కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## దొంగిలించిన 60 లక్షల 50 వేల నగదు స్వాధీనం

- భువనగిరి ఏసీపి కార్యాలయంలో ఏసిపి వెంకట్ రెడ్డి మీడియా సమావేశం





**భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 24(తీన్మార్ న్యూస్):**

జిల్లాలోని బోమ్మలరామరం మండలం, తిరుమలగిరి గ్రామానికి చెందిన ధరావత్ బిచ్చాలు నాయక్ ఇటీవలి కాలంలో తన కుటుంబ అవసరాల కోసం, తన యొక్క భూమిని అమ్మినాడు. అమ్మగా వచ్చిన డబ్బు 60 లక్షల 50 వేలను ఒక గొనె సంచిలో పెట్టి, అట్టి గొనె సంచిని తమ ఇంటిలోని బాత్రూం పైన సజ్జపైన దాచిపెట్టినాడు. భూమి అమ్మి డబ్బు వచ్చిన విషయం తెలిసిన అతని తమ్ముని కొడుకు ధరావత్ వినోద్ ఎలాగైనా అట్టి డబ్బును దొంగిలించాలని అనుకుని, అవకాశం కొరకు వేచి చూస్తున్నాడు. ఈనెల 22 నాడు బిచ్చాలు నాయక్ తమ ఇంటిలోని బాత్రూం రిపేర్ చేయించడానికి తమ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులను పెట్టి, పనులు అప్పగించినారు. బిచ్చాలు భార్య అండాలు వాళ్ళతో పని చేయిస్తుండగా, బిచ్చాలు నాయక్, అతని బిడ్డ, అల్లుడు తమ పనుల కోసం బయటకు వెళ్ళినారు. అట్టి అవకాశం గమనించిన వినోద్ ఇంట్లోకి వెళ్లి పని వాళ్ళతో తన పెద్దమ్మతో మాట్లాడుతూ డబ్బు మూట బాత్రూం పైన ఉన్న విషయం తెలుసుకొని సుమారు 4.30 గంటల సమయంలో బాత్రూం పైకి ఎక్కి డబ్బు మూట దొంగిలించి తీసుకుని వెళ్ళినాడు. అనంతరం అట్టి డబ్బుతో తన బండిపై, తన అత్తగారి ఇంటికీ పోచంపల్లి మండలం ఇంద్రియాల గ్రామానికి వెళ్లి, అక్కడ అతనీ బావమరిది బానోతు విజయ్, అత్త బానోతు కౌసల్య సహాయంతో, అట్టి డబ్బు మూటను గుంతతీసి అందులో పాతిపెట్టినారు. అదే రాత్రి డబ్బు పోయిన విషయం గమనించిన బిచ్చాలు కుటుంబ సభ్యులు, మర్నాడు ఉదయం బొమ్మల రామారం పిఎస్ లో దరఖాస్తు ఇవ్వగా పరిశోధన చేపట్టిన సీఐ బి.సత్యనారాయణ, ధరావత్ వినోద్ ను అరెస్ట్ చేసి, అతని ఒప్పుకోలు ప్రకారం ఇంద్రియాల గ్రామానికి వెళ్లి, అక్కడ గుంతలో దాచి పెట్టిన డబ్బును రికవరీ చేశారు. నిందితుడి నుండి 60 లక్షల 50 వేలతో పాటు ఓ సెల్ఫోన్, ఓ బైకుని స్వాధీన పరుచుకొని నిందితుడిని నేడు రిమాండ్ చేయబోతున్నట్లు మీడియా సమావేశంలో ఎసిపి వెంకట్ రెడ్డి మీడియాకు తెలిపారు.

## ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లకు పలువురి సన్మానం

**రాజపేట, జూన్ 24(తీన్మార్ న్యూస్):**

రాజాపేట మండలం, పారుపల్లి గ్రామానికి చెందిన మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించడంతో శనివారం పలువురు సత్కరించారు. బొందుగుల గ్రామానికి చెందిన మర్ల నాగరాజు డైరెక్టర్ గా ఎంపిక కావడంతో ఆయనను కూడా చేనేత శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజపేట పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, టిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు రేగు సిద్ధులు, బొందుగుల సిద్ధులు తదితరులు పాల్గొని అభినందించారు.





## ఆలయ ధ్వంసంకు బాధ్యులైన వారిపై చర్యకు వీహెచ్ పి డిమాండ్



**రాజాపేట, జూన్ 24(తీన్మార్ న్యూస్):**

రాజపేట మండలం, చల్లూరు గ్రామంలోని పురాతన హనుమాన్ దేవాలయంపై గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేయడం జరిగిందని ఆరోపిస్తూ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో దేవాలయాన్ని శనివారం సందర్శించారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించి నిరసన తెలిపి పోలీసులకు సమాచారం అందజేశారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న ముఠాలను వెంటనే గుర్తించి పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయాలని బజరంగ్దళ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్పి జిల్లా ప్రచార ప్రముఖ్ పోచంగాళ్ల బాబు., భజరంగ్ దళ్ జిల్లా గౌరక్ష ప్రముఖ్ మార్క శ్రవణ్, రాజాపేట మండల సంయోజక్ సట్టు నాని, సహసం యోజక్ కోయ అమర్ నాథ్, చింటూ, సందీప్, వినయ్, విహెచ్పి మండల అధ్యక్షులు బోగ జ్ఞానేందర్, చింటూ, సందీప్, వినయ్, భజరంగ్ దళ్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాల కుటుంబానికి బియ్యం అందజేత



**రాజాపేట, జూన్ 24(తీన్మార్ న్యూస్):**

రాజాపేట గ్రామంలో మరణించిన గద్ద లక్ష్మి కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ శనివారం 50 కేజీల బియ్యం తన వంతు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు కనకయ్య, కరుణాకర్, విగ్నేష్, ప్రవీణ్, శివలింగ భాస్కర్, నవీన్, రమేష్ గౌడ్, నాని, మహేష్, ప్రశాంత్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రేణికుంటలో ఇంటింటికి బిజెపి



**రాజాపేట, జూన్ 24(తీన్మార్ న్యూస్):**

రాజాపేట మండలం, రేణికుంట గ్రామంలో 102వ, బూతు లో సంపర్కం అభియాన్ లో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి 9 సంవత్సరాల నరేంద్ర మోడీ సుపరిపాలన కేంద్రం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బూరుగు శేఖర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఐరన శ్రీధర్, బూత్ అధ్యక్షులు రేగొండ మాధవులు, బండి సిద్ధులు, కర్రీ శ్రీశైలం, సిల్వర్ ఆంజనేయులు, గొర్రె బాను మహిళా మోర్చ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసురక్ష ఫౌండేషన్ సేవ కార్యక్రమాల ప్రతిని బండి సంజయ్ కుమార్ కి అందజేత

- దేవరకద్ర బాలన్న



**దేవరకద్ర, ప్రతినిధి,జూన్ 24(తీన్మార్ న్యూస్):**

హైదరాబాద్ లోని బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ని దేవరకద్ర బాలన్న మర్యాద పూర్వకంగా కలిశారు. గత రెండు సంవత్సరాల నుండి బాలన్న అధ్యక్షతన జనసురక్ష ఫౌండేషన్ చేస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాల ప్రతిని వారికి అందించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ ధన ప్రయాసలకు ఓర్చి ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయడం గొప్ప పని అని అభివర్ణించారు. బాలన్నను ప్రత్యేకంగా అభినందిస్తు సామాజిక సేవకార్యక్రమల వల్లే ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడని తెలుపుతూ, జనసురక్ష ఫౌండేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మహేందర్ సగర, అంజన్ యాదవ్, రమేష్ సగర, ఆస్కనీ వినోద్, రాగుల శివ, భరత్ గౌడ్, శ్రీకాంత్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయినా నీలాద్రిపేట గ్రామస్తులు

- ఇందిరమ్మ రాజ్యం కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి
- ములుగు ఎమ్మెల్యే సీతక్క



**మంగపేట, జూన్ 24 (తీన్మార్ న్యూస్):**

మంగపేట మండల నీలాద్రి పేట గ్రామంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అధికార బీజేపీ టీఆర్ఎస్ పార్టీల నుండి సుమారుగా 100 మందికి కండువా కప్పి ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ అనడు స్వతంత్రాన్ని తెచ్చిన పార్టీ ఈనాడు తెలంగాణ రాష్ట్రన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే అని తెలంగాణ రాష్ట్రన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ కి ఒక్క అవకాశం ఇవ్వాలి అని అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు పోర్టల్ ధరణి ని రద్దు చేస్తాం, ఎకకాలంలో రైతన్న లకు 2 లక్షల రుణమాఫీతో పాటు, అర్హులైన ప్రతి కుటుంబనికి అయిదు లక్షల రూపాయలతో నచ్చినట్టు సోంత ఇంటి గృహ నిర్మాణం చేసుకొని అవకాశం కల్పిస్తుంది, నియంతల పాలనా చేస్తున్న కెసిఆర్ ని గద్దెదింపే రోజు రానున్నది అని, ఆనాటి ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చేవిధంగా ప్రజలు ఆశీర్వాదించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జయరాం రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు పూజారి సురేందర్ బాబు, హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్.టి.ఐ జిల్లా చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్సార్ ఖాన్, ఎస్ టి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా శ్యామ్ లాల్, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ ఖాన్, నియోజకవర్గ యూత్ కార్యదర్శి ఉజ్వల్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రా కిషోర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరేందర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, మండల సీనియర్ నాయకులు అయ్యోరి యణయ్య, తుడి భగవాన్ రెడ్డి, తుమ్మల ముఖర్జీ, తీగల మల్లారెడ్డి బూర్గుల సతీష్, వీర్ల రఘు, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ వసతి గృహాల్లో పుస్తకాలు పంపిణీ చేయాలి



**దామరచర్ల, జూన్ 24(తీన్మార్ న్యూస్):**

పాఠశాలలు తెరిచి సుమారు 15 రోజులు పూర్తి అయినప్పటికీ ఇంతవరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వసతి గృహాల్లో విద్యార్థులకు నోట్ బుక్స్, కాస్మోటిక్సు ఇవ్వనందుకు నిరసనగా, ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్న పట్టించుకోకుండా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా ఈరోజు బీసీ విద్యార్థి సంఘం, మాల మహానాడు విద్యార్థి విభాగం, ఎమ్మార్పీఎస్ ల ఆధ్వర్యంలో భారీ ఎత్తున 500 మంది విద్యార్థులతో దామరచర్ల మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యమాట్లాడుతూ దామరచర్ల మండలం లో ఉన్నటువంటి ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు లక్షల రూపాయల్లో ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వలన పేద విద్యార్థుల తల్లిదండ్రుల నుండి బలవంతంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా అనేక ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం వారు ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలను గాలికి వదిలేస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు దాడులు నిర్వహించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మేల్కొని నిద్రపోతున్న విద్యాశాఖ అధికారులు నిద్రలేపి సంక్షేమ వసతి గృహాల్లో చదువుకుంటున్నటువంటి విద్యార్థులకు కాస్మోటిక్ మరియు నోట్ బుక్స్ త్వరగా పంపిణీ చేసేటట్టు చేయడమే కాకుండా ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపిడీని కూడా అరికట్టాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మిర్యాలగూడ నియోజకవర్గం కోఆర్డినేటర్ సందాల శంబయ్య మాదిగ, కోట చంద్రబాబు, సుజాత, లక్ష్మి, శిరీష, శ్వేత, శ్రావణి, పద్మ, సంధ్య, రమా, అరుణ, నాగరాజు, శ్రీనివాస్, శ్రీరామ్, సైదయ్య, నాగయ్య, మనోహర్, మనోజ్, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ జ్యోతి ప్రవీణ్ లకు మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు ఆశీస్సులు

- ఘన సన్మానం



**రాజాపేట, జూన్ 24(తీన్మార్ న్యూస్):**

ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా నియమించబడిన మోత్కుపల్లి జ్యోతిప్రవీణ్ శనివారం మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు ను హైదరాబాద్ తన నివాసంలో కలిసి ఆయన ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చల్లూరులో పాక్షికంగా హనుమాన్ ఆలయం ధ్వంసం

- అనుమానంతో ఆందోళన చెందుతున్న విహెచ్‌పి



**రాజాపేట, జూన్ 24(తీన్మార్ న్యూస్):**

రాజపేట మండలం చల్లూరు గ్రామంలోని హనుమాన్ ఆలయం పాక్షికంగా ధ్వంసం అయింది. శనివారం ఉదయం గ్రామస్తులు ఈ విషయాన్ని గమనించారు. శుక్రవారం రాత్రి ఈ సంఘటన జరిగినట్లు చెబుతున్నారు. గుడిలో చోరీ కోసం ఈ ఘాతుకానికి పాల్పడ్డారా అనే విషయంపై విహెచ్ పి కార్యకర్తలు ఆందోళన చెందుతూ సిసి ఫుటేజ్ ను పరిశీలిస్తున్నారు. కాగా అర్ధరాత్రి ట్రాక్టర్ ను రివర్స్ తీసుకునే క్రమంలో ఆలయం గోడ కూలిపోయి ఉండొచ్చు అనే అనుమానాలు కొందరు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ఈ విషయంపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# విద్యతో అసమానతలు దూరం

● సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్



**తాడ్వాయి, జూన్ 24 (తీన్మార్ న్యూస్):**

విద్యతోనే సమాజంలోని వివక్షత, అసమానతలు దూరం అవుతాయని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. ములుగు జిల్లా సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండలం బయ్యక్కపేట గ్రామంలోని ఆదివాసీ సమ్మక్క గొత్తికోయ గుంపు ఏర్పాటు చేసిన భీం చిల్డ్రన్ హ్యాపీనెస్ సెంటర్ 3వ వార్షికోత్సవ కార్యక్రమానికి తస్లీమా ముఖ్య అతిథిగా హాజరయ్యారు, అంబేద్కర్ చిత్ర పటానికి పూలు వేసిన అనంతరం తస్లీమా మాట్లాడుతూ ఆధునిక యుగంలోనూ విద్య, వైద్యంతో పాటు కనీస అవసరాలకు జనజీవన స్రవంతికి దూరంగా దట్టమైన అడవులలో నివసిస్తున్న ఆదివాసీలు గ్రామాలకు దగ్గరలో నివాసాలు ఏర్పాటు చేసుకుంటే విద్య, వైద్యంతో పాటు అన్ని వసతులు సమకర్చుకోవచ్చని అన్నారు. సమాజంలో అసమానతలను రూపుమాపడానికి చదువొక్కటే మార్గమని,ఆదివాసీ గిరిజన పిల్లలకు చదువు నేర్పిస్తున్న భీం చిల్డ్రన్ హ్యాపీనెస్ సెంటర్ సభ్యులను తస్లీమా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రేమలత,చైతన్య, ఇస్రం సంతోష్,నరేష్, శశిధర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉన్నారు.

# ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

● ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎంఈఓకి వినతిపత్రం అందజేత



**హసన్పర్తి, జూన్ 24 (తీన్మార్ న్యూస్):**

హసన్పర్తి మండల కేంద్రంలో ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు శనివారం మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ రామ్ కిషన్ నాయక్ కి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ హసన్పర్తి మండల కేంద్రంలో ఉన్న ప్రైవేటు కార్పొరేటు పాఠశాలలు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా వేల లక్షల రూపాయల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు అలాగే పాఠ్య పుస్తకాలు యూనిఫార్మ్ అమ్ముతున్నారన్నారు. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం చాలా విడ్డూరంగా ఉంది అన్నారు ఇప్పటికైనా మండల విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా నడుపుతున్న ప్రైవేట్ కార్పొరేటు పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గణేష్ సాయి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తన దుకాణాలలో తనిఖీలు

● నాణ్యత ప్రమాణాల కొరకు విత్తన నమూనాలు సేకరణ



**కొయ్యూరు, జూన్ 24 (తీన్మార్ న్యూస్):**

కొయ్యూరులోని మన గ్రోమోర్ మరియు అగ్రోస్ రైతు సేవ కేంద్రం షాప్ లో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో భాగంగా విత్తనాల నాణ్యత ప్రమాణాలు పరీక్షించడం కొరకు ప్రత్తి విత్తన నామునాలను సేకరించి విత్తన పరీక్ష కేంద్రం రాజేంద్రనగర్ కు పంపించడం జరిగింది. అంతేకాకుండా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి డీలరు విత్తన వివరాలను స్టాక్ రిజిస్టర్డ్ లో పొడుపరచలి, అంతే కాకుండా విత్తన కంపెనీ యొక్క సోర్స్ సర్టిఫికేట్ వున్న వాటినే అమ్మకం చెయ్యాలి, సోర్స్ సర్టిఫికేట్ లేని విత్తనాలు అమ్మిన కనీస ధరకంటే ఎక్కువ అమ్మిన లేదా విత్తనాల కృత్తిమ కొరత సృష్టించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు. అంతేకాకుండా ప్రతి రైతు బాధ్యతగా బిల్లు తీసుకొని పంట కాలం అయిపోయే వరకు బిల్లు మరియు విత్తనం సంచులను దాచుకోవాలి అని తెలిపినారు.

# జాయింట్ కలెక్టర్ సంధ్యారాణికి సమ్మె నోటీసు ఇచ్చిన జిపి ఉద్యోగ జెఏసి నాయకులు






**వరంగల్, జూన్ 24 (తీన్మార్ న్యూస్):**

వరంగల్,ంహనుమకొండ జిల్లాల జెఏసి ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్ నుండి హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యల సాదన కోసం గ్రామ పంచాయితీ ఉద్యోగ, కార్మికులు బారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించి సంధ్యారాణి జాయింట్ కలెక్టర్ కి సమ్మె వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జాయింట్ కలెక్టర్ స్పందించి మీ న్యాయమైన కోరికలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. జులై 5వ తేది వరకు మా న్యాయమైన డిమాండ్ పరిష్కరించ కుంటే తేది 6-7-2023 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తామని హెచ్చరిక చేయటం జరిగింది. చాతల్ల సదానందం రాష్ట్ర జెఏసి కోశాధికారి చాగంటి వెంకటయ్య జెఏసి రాష్ట్ర కన్వీనర్ అధ్వర్యంలో బారి ర్యాలీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. వరంగల్, హనుమకొండ జిల్లాలకు చెందిన గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులు నాయకులు సీఐటీయూ ,టీజీపీకేబియూ ,ఏఐటీయూసీ ,ఐఎఫ్టియూ , నాయకులు పాలుగొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై చాతల్ల సదానందం, చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో గ్రామపంచాయతీ ఉద్యోగులకు ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసింది ఏమీలేదని తన బాధను వెలిబుచ్చారు

**పరిష్కరించాలని చేసిన డిమాండ్స్..**

1.గ్రామపంచాయతీ, ఉద్యోగ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి.

2.కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ పంచాయితీ కార్యదర్శిగా నియమించాలి.

3.పీఆర్సీలో నిర్ణయించిన ప్రకారంగా జీవో నెంబర్ 60 ప్రకారం సపాయి, స్వీపర్లకు రూ:15,600/-

కారొబార్ బిల్ కలెక్టర్లకు, పంపు ఆపరేటర్లకు, ఎలక్ట్రీషియన్, డ్రైవర్లకు రూ:19,500/- జీతం ఇవ్వాలి.

4. పంచాయితీ సిబ్బందికి అందరికి 10 లక్షల బీమా చెల్లించాలి.

5. జీవో నెంబర్ 51 ను రద్దు చేయాలని.

6.గ్రామపంచాయతీ లో పనిచేసే వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి.

7.కారోబార్, బిల్ కలెక్టర్లను ఎంపీడబ్ల్యూ నుండి మినహాయించి సహాయ కార్యదర్శి గా ప్రమోషన్ చేయాలి.

తెలిపిన డిమాండ్స్ పరిష్కరించి యెడల జూలై 6వ రోజున రాష్ట్ర జెఏసి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వంకు సమ్మె చేస్తాం తెలియజేయుచున్నాము. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల రమేష్, వంగ రవీందర్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా నాయకులు తగరం శివ, ఎర్ర సునిల్, నీలం కుమార్, సునీత, రేణుక, రమేష్, నరేశ్, ఉమ్మడి వరంగల్, హనుమకొండ జిల్లాల గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులు పాలుగోన్నారు.

# భట్టి పాదయాత్రలో పాల్గొన్న కూసుమంచి కాంగ్రెస్ నేతలు





**కూసుమంచి, జూన్ 24 (తీన్మార్ న్యూస్):**

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పిపుల్స్ మార్చ్ పాదయాత్ర కొనసాగుతుండగా కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పాదయాత్రలో పాల్గొన్నారు. నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గంలోని కేతేపల్లి మండలంలో 100 వ రోజు పాదయాత్ర కొనసాగుతుంది. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క గత రెండు రోజుల క్రితం అస్వస్తతకు గురై తిరిగి పాదయాత్రను ప్రారంభించగా, జోరు వర్షంలో కూడా భట్టి విక్రమార్క పాదయాత్రను ప్రారంభించారు. ఒక వైపు జ్వరం తగ్గలేదు, మరో వైపు జోరు వర్షం వస్తుందని, పాదయాత్ర రెండు రోజులకు వాయిదా వేయాలని నాయకులు, కార్యకర్తలు కోరినప్పటికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రను కొనసాగించారు. ఈ పాదయాత్రకు కూసుమంచి మండలం నుంచి సీనియర్ నాయకులు పెండ్ర అంజయ్య, బొంగానాయక్, యువజన కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బెల్లి శ్రీశైలం, ఎన్ఎస్ యూఐ జిల్లా కార్యదర్శి బానోతు హరినాథ్, గిరిజన సంఘం నాయకులు బానోతు రమేష్ నాయక్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాదావత్ నరేష్, సోషల్ మీడియా మండల ఇంచార్జ్ బెజవాడ రేవంత్ రెడ్డి తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు. సీఎల్పీ నేత భట్టి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ త్వరలో ఖమ్మం జిల్లాలో జరిగే పాదయాత్రను, బహిరంగ సభను సక్సెస్ చేసేందుకు ప్రతి ఒక్కరు కంకణబద్దులై పనిచేయాలని పిలుపునిచ్చారు.

# ఫారెస్ట్ అధికారులు అభివృద్ధిని అడ్డుకోవద్దు

● ములుగు ఎమ్మెల్యే సీతక్క

**కన్నాయిగూడెం, జూన్ 24 (తీన్మార్ న్యూస్):**

కన్నాయిగూడెం మండల పర్యటనలో భాగంగా కంతనపల్లి గ్రామములో ఉన్న ాఠశాలను కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడ పెద్ద ఎత్తున ప్రాజెక్టు నిర్మాణం రోజు వాహనాలు నడిచేవి కానీప్రాజెక్టు వేరే ప్రాంతానికి తరలించడం జరిగింది. ప్రాజెక్టు నిర్మించుకోవడానికి సహకరించిన ఫారెస్ట్ అధికారులు పాఠశాలను నిర్మించుకోవడానికి ఫారెస్ట్ అధికారులు అనుమతించడం లేదు స్కూల్ బిల్డింగ్ లేక ఆ గోడలనే వాళ్లు బ్లాక్ బోర్డులుగా ఉపయోగించుకుంటున్నారు. టీచర్స్ విద్య చెప్తున్నారు, అదేవిధంగా తుపాకులగూడెం నుండి కంతనపల్లి మెయిన్ రోడ్ వరకు రోడ్డు మంజూరు అయింది కానీ ఫారెస్ట్ అధికారులు అనుమతి లేదు, ఏం చేయమంటారు, ఏ విధంగా రోడ్లు సాధించుకోగలుగుతాం,ఎందుకు సహకరించడం లేదు,ఏ విధంగా ఈ గ్రామాలు అభివృద్ధి చేసుకోగలుగుతాం ఫారెస్ట్ నిబంధనలు కూడా కొద్దిగా ఆలోచించుకొని కూడా ఏర్పాటు చేసుకోవాలి. చుట్టూ అడవులు ఉన్నాయి ఇక్కడ ప్రజలు గ్రామాలు వందల సంవత్సరాల నుండి బ్రతుకుతున్నారు, ఇక్కడ నిర్మించుకోవడానికి ప్రాజెక్టు కైనా అనుమతి దొరికింది కానీ ప్రజల పాఠశాల నిర్మించుకోవడానికి ప్రజలకు ఉపయోగపడే రాకపోకలకు రోడ్లు నిర్మించుకోవడానికి అనుమతించడం లేదు,ఇట్లా అనేక గ్రామాలను వైల్డ్ లైఫ్ అనే పేరుతో ఆపేస్తున్నారు, వైల్డ్ లైఫ్ అంటే జంతువులను కాపాడుకోవాల్సి ఉన్నది కోరుకుంటున్నం అయినప్పటికీ జంతువుల కంటే కూడా వందల సంవత్సరం ఉంటున్న ఆదివాసి సమాజం అట్టడుగు సమాజం బ్రతుకుతున్నాయి కనీసం వాళ్లకు రోడ్డు నిర్మాణానికి అనుమతిఇవ్వడం లేదు, కనీసం రోడ్లు రవాణా కోసం దేవుడు కరుణించిన పూజారి కనికరించలేదు, గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 10 సంవత్సరాల కిందట 2012లో స్కూల్ శాంక్షన్ అయింది ఫారెస్ట్ అధికారుల అనుమతి లేక నిధులు మళ్లీ తిరిగి వెళ్ళిపోయినవి, ఇప్పటికైనా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు మరియు ఫారెస్ట్ అధికారులు ఎక్కడ ఉన్నటువంటి వందల సంవత్సరాల ప్రజలకి కనీసం సౌకర్యాల కోసం విద్యా, వైద్య బయటకు వెళ్లడానికి దయచేసి అనుమతించాలని కోరుతూన్నాం, వైల్డ్ లైఫ్ అటవీ చట్టాలను నిబంధనలో కొంచెం సడలించాలనిమానవత దృక్పథం చేసుకోవాలని,పిల్లల భవిష్యత్తు కోసం చదువు పిల్లలు చదువుకుంటే దేశం బాగుపడుతుంది, వాళ్ల ప్రాణాలు కాపాడుకోగలుగుతారు. అభివృద్ధి చెందడం జరుగుతుంది, అలాగే ఈ కఠిన నిబంధనలతో మీరు ఉద్ధరించేది ఏమీ లేదు ఇక్కడ ములుగు చూస్తే 70 శాతం అడిగే ఉంది, మరి ఇక్కడ పిల్లలకు చదవద్ద అలాగే ప్రాజెక్టు నిర్మాణం కోసం అనుమతి ఇచ్చారు కానీ నాలుగు సంవత్సరాల క్రిందట శాంక్షన్ అయినా కంతనపల్లి చెరువుకు అనుమతి దొరకడం లేదు, అనేకమంది మంత్రుల దృష్టికి తీసుకెళ్లినా కూడా పరిష్కారం అవడం లేదు ఇట్లాంటి నిర్లక్ష్యం ప్రభుత్వం వదిలిపెట్టి ఫారెస్ట్ అధికారులు ఎక్కడైతే ఇబ్బంది పెడుతున్నారో అలాంటి అభివృద్ధి ఆటంకాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మీటింగ్ పెట్టి పరిష్కరించే విధంగా జీవో మరియు ఫారెస్ట్ అధికారులకి ఆర్డర్స్ ని పంపవలసిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న మండల అధ్యక్షులు ఎండీ అఫ్సర్,జెడ్పీటీసీ నామ కరంచంద్ గాంధీ, ఎంపీటీసీ గుడ్ల శ్రీలత దేవేందర్ తదితరులు ఉన్నారు.



# అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

● ఏడిఏ విజయచంద్ర




**పాలేరు, జూన్ 24 (తీన్మార్ న్యూస్):**

వానాకాలం సీజన్ మొదలవుతున్న నేపథ్యంలో ఏడిఏ విజయచంద్ర విత్తనాల డీలర్లకు హెచ్చరికలు జారీ చేశారు. డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల విత్తనాల డీలర్లు తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్, బోర్డ్ మెయింటైన్ చేయాలని, అమ్మిన విత్తనాలకు సంభందించిన బిల్లు రశిదును తప్పకుండా రైతుకు ఇవ్వాలని సూచించారు. అలాగే విత్తనాల కోసం వచ్చే రైతులకు ఎమ్మార్పీ ధరకే విత్తనాలు ఇవ్వాలని ధరల కన్నా అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఒక ప్రకటనలో హెచ్చరించారు.

# పాఠశాలలకు ట్యాబ్‌ల పంపిణీ



**పాలేరు, జూన్ 24 (తీన్మార్ న్యూస్):**

కూసుమంచి మండల పరిధిలోని 12 ప్రాథమికోన్నత పాఠశాలలు, 41 ప్రాథమిక పాఠశాలలకు మండల విద్యాశాఖ కార్యాలయంలో ట్యాబ్ ల పంపిణీ చేశారు. ఈ ట్యాబ్ లలో విద్యార్థుల పూర్తి సమాచారం, మధ్యాహ్న భోజనం, యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, ఉపాధ్యాయుల సంభందించిన పాఠశాలల సమగ్ర సమాచారం నమోదుకు వీటిని ఉపయోగించనున్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ డి. క్రిష్ణ, కంప్యూటర్ ఆపరేటర్ జి క్రిష్ణ , సిఆర్పిలు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలి

● జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన



**మక్తల్, జూన్ 24 (తీన్మార్ న్యూస్):**

ఎంఎల్సి పాడి కౌశిక్ రెడ్డి విధి నిర్వహణలో ఉన్న ఒక జర్నలిస్టును తీవ్ర పదజాలంతో దూషించి దాడి చేయడంతో నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలో జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని తమ వార్తల ద్వారా ప్రజలకు అందిస్తూ నిరంతరం సేవ చేసే జర్నలిస్టు పై అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడి చేయడం సమాజానికి సిగ్గుచేటని వెంటనే పాడి కౌశిక్ రెడ్డిని బర్తరఫ్ చేసి ఆయన పై చర్యలు తీసుకోవాలని లేదంటే ఆందోళన మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి మక్తల్ ఎస్సై-2 విజయ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో. పి డి ఎస్ యు. ఏ బీ వీ పీ ఇతర సంఘాల నేతలు, జర్నలిస్టులకు సంఘీభావం తెలిపారు.

# మత్స్య సంఘం జిల్లా అధ్యక్షునిగా కోళ్ల వెంకటేష్ ఎన్నిక



**మక్తల్, జూన్ 24 (తీన్మార్ న్యూస్):**

నారాయణపేట జిల్లా మత్స శాఖా అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన కోళ్ల వెంకటేష్ ముదిరాజుని మక్తల్ పట్టణంలోని ముదిరాజ్ భవనంలో శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పాలమూరు యాదగిరి ముదిరాజ్. మల్లెపల్లి రవి ముదిరాజ్ పాల్గొన్నారు.

## ధర్మవరంపై పరిటాల గురి

**అనంతపురం, జూన్ 24 (తీన్మార్ న్యూస్):**

రిటాల శ్రీరామ్ ధర్మవరం నియోజకవర్గంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. గత ఎన్నికల్లో రాప్తాడు నుంచి పోటీ చేసి ఓటమి పాలయిన శ్రీరామ్ ఈసారి ధర్మవరం నుంచి పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. రాప్తాడు నుంచి పరిటాల సునీత పోటీ చేసే అవకాశాలున్నాయి. ధర్మవరంలోనూ పరిటాల కుటుంబానికి కొంత గ్రిప్ ఉండటంతో ఈసారి అక్కడి నుంచి పోటీ చేసి శాసనసభలోకి అడుగు పెట్టాలని శ్రీరామ్ భావిస్తున్నారు. సూరి వెళ్లిపోవడంతో... ధర్మవరం నియోజకవర్గంలో టీడీపీకి పట్టుంది. 2014 ఎన్నికల్లో ఇక్కడి నుంచి టీడీపీ తరుపున గోనుగుంట్ల సూర్యనారాయణ అలియాస్ వరదాపురం సూరి ధర్మవరం నుంచి గెలిచారు. అయితే 2019లో ఓటమి పాలయిన తర్వాత తనకున్న సమస్యల దృష్ట్యా ఆయన బీజేపీలో చేరారు. దీంతో ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి బాధ్యతలను పరిటాల శ్రీరామ్ కు చంద్రబాబు అప్పగించారు. తొలుత అయిష్టంగానే బాధ్యతలను తీసుకున్న శ్రీరామ్ తర్వాత ధర్మవరం నియోజకవర్గంలో తన పట్టును పెంచుకునే ప్రయత్నం గత కొంతకాలంగా చేస్తున్నారు. తరచూ పర్యటిస్తూ తనకంటూ ప్రత్యేక క్యాడర్ ను ఏర్పాటు చేసుకున్నారు. టీడీపీలోకి సూరి... ప్రస్తుతం బీజేపీలోనే వరదాపురం సూరి కొనసాగుతున్నారు. కానీ ఎన్నికల నాటికి వరదాపురం సూరి తిరిగి టీడీపీలోకి వస్తారన్న ప్రచారాన్ని ఆయన అనుచరులు చేస్తున్నారు. ఇది పరిటాల వర్గానికి మింగుడుపడటం లేదు. దీంతో వరదాపురం సూరిపై నేరుగా మాటల యుద్ధానికి దిగుతున్నారు. సూరి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జరిగిన అక్రమాలను పరిటాల వర్గం తరచూ బయటపెడుతూ ఆయనను తిరిగి పార్టీలోకి తీసుకోవద్దని ఎప్పటికప్పుడు పరిటాల శ్రీరామ్ పార్టీ అధినాయకత్వానికి తెలియజేస్తున్నారు. చంద్రబాబు కూడా పార్టీ కష్టకాలంలో ఉన్న వారికే ప్రాధాన్యత ఇస్తామని చెప్పడంతో పరిటాల శ్రీరామ్ కు తనకు ధర్మవరం టిక్కెట్ గ్యారంటీ అని భావిస్తున్నారు. కానీ లాబీయింగ్ చేసి చివరి క్షణంలోనైనా వరదా పురం సూరి పార్టీలో చేరగలరని, లేకుంటే పొత్తులు కుదిరితే అటు వైపు నుంచి సూరి వస్తారని భావించిన పరిటాల శ్రీరామ్ నేరుగా ఆయనపై విమర్శలు చేస్తున్నారు. మొత్తం మీద పరిటాల శ్రీరామ్ ధర్మవరం పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. మరి సూరి చివరకు ఎగరేసుకుపోతారా? లేక శ్రీరామ్ కే సీటు దక్కుతుందా? అన్నది చూడాలి. అయితే ఇద్దరి మధ్య విభేదాలు మరోసారి సిట్టింగ్ వైసీపీ ఎమ్మెల్యే కేతిరెడ్డికి అడ్వాంటేజీగా మారే అవకాశాలు లేకపోలేదు.

## టీడీపీ, జనసేన కలిసే పోటీ

**విజయవాడ, జూన్ 24 (తీన్మార్ న్యూస్):**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ-జనసేన కలిసి వెళ్లడం ఖాయమన్న అభిప్రాయం ఏపీ పొలిటికల్ సర్కిల్స్‌లో బలంగా ఉంది. జరుగుతున్న పరిణామాలు, ఇటు టీడీపీ.. అటు జనసేన నుంచి వస్తున్న సంకేతాలు కూడా ఆ అభిప్రాయాలకు బలం ఇస్తున్నాయి. వైసీపీ వ్యతిరేక ఓట్లు చీలకూడదంటూ పవన్ చేస్తున్న ప్రతిపాదనకు ఆయన మిత్రపక్షం బీజేపీ సంగతేమో కానీ.. టీడీపీ మాత్రం సై సై అంటోంది. కలిసి వెళితే కొట్టేస్తాం? ఇక మనకు తిరుగే లేదనుకుంటోంది పసుపు పార్టీలోని ఓ వర్గం. కానీ?అదే పార్టీకి చెందిన మరికొంతమంది నేతల ఆలోచన మాత్రం పూర్తి భిన్నంగా ఉందట. మన ఎత్తులు మనకుంటే చాలు? వాళ్ళతో పొత్తుల అవసరమే లేదని వాదిస్తున్నారట ఆ నాయకులు. ఆల్ ఈజ్ వెల్. అంతా సెట్ అనుకుంటున్న టైంలో ఏం మాట్లాడుతున్నారు మీరు? ఎందుకు లేనిపోని బీరాలని ఎవరైనా అడిగితే?వాళ్ల వెర్షన్ డిఫరెంట్‌గా ఉందట. గతంతో పోల్చుకుంటే టీడీపీకి మంచి మైలేజ్ వచ్చిందని, జనం స్పందన అద్భుతంగా ఉంటోందని, అలాంటప్పుడు వేరే వాళ్ళతో కలిసి వెళ్లి మనల్ని మనమే తక్కువ చేసుకోవడం ఎందుకన్నది ఆ నాయకుల వైఖరిగా చెబుతున్నారు. దీంతో పొత్తుల వ్యవహారంపై టీడీపీలో కాస్త గందరగోళం ఉన్నట్టే తెలుస్తోంది.టీడీపీలో ఈ తరహా చర్చ జరగడానికి వేరే కారణాలున్నాయట. గతంతో పోల్చుకుంటే జనసేన, పవన్ కళ్యాణ్ గ్రాఫ్ పడిపోతోందన్నది కొంత మంది టీడీపీ నేతల విశ్లేషణగా చెబుతున్నారు. పవన్ గతంలో తన బలాలు, బలహీనతల గురించి చెప్పారని, ఈసారి తాను సీఎంగా ఉండడం అసాధ్యమనే విషయాన్ని తన కేడర్‌తో పాటు ప్రజలకు కూడా వివరించారని అంటున్నారు. అంతా అయ్యాక.. మళ్లీ ఇప్పుడు వారాహి యాత్రలో ఇంకో రకంగా మాట్లాడ్డం చూస్తుంటే?మిగతా ప్రజలతో పాటు కాపు సామాజిక వర్గంలో కూడా నెమ్మదిగా పవన్ మీద నమ్మకం సన్నగిల్లుతోందన్నది వాళ్ళ వెర్షన్. తాను గతంలో వివిధ మీటింగ్స్‌లో ఏ విషయాన్ని అయితే చెప్పారో.. వారాహి యాత్రలో కూడా అదే చెప్పి ఉంటే.. పవన్‌కళ్యాణ్ ఒక నిర్ణయం తీసుకున్నారు, దానికే కట్టుబడి ఉన్నారన్న అభిప్రాయం కలిగేదని, అలా కాకుండా?. అప్పుడొకలా, ఇప్పుడొకలా మాట్లాడ్డం ఆయన క్రెడిబిలిటీని దెబ్బతీస్తోందన్నది ఆ టీడీపీ నేతల అభిప్రాయం అట.ఈ పరిస్థితుల్లో జనసేనతో పొత్తు పెట్టుకోవడం కంటే విడిగా పోటీ చేయడమే బెటరని పార్టీ నాయకత్వానికి గట్టిగానే చెబుతున్నారట కొందరు టీడీపీ నేతలు. పవన్ కళ్యాణ్‌తో పొత్తు పెట్టుకుని ఆ పార్టీకి పాతిక సీట్లిచ్చి.. వాటిల్లో మెజార్టీ సీట్లు ఓడిపోతే వైసీపీకి అడ్వాంటేజ్ అవుతుందని వారు వాదిస్తున్నట్టు తెలిసింది. 2009లో మహాకూటమి ఏర్పాటు చేసి టీఆరెస్‌కు కేటాయించిన వాటిలో ఎక్కువ సీట్లు కాంగ్రెస్ గెలుచుకుంది. ఇప్పుడు మళ్లీ అదే తరహాలో పవన్‌కు ఎక్కువ కేటాయించి.. వాటిల్లో మెజార్టీ సీట్లు కోల్పోతే? 2009 సీన్ రిపీట్ అవుతుందేమోనన్న భయం కూడా టీడీపీ వర్గాల్లో ఉందట. అందుకే విడివిడిగా పోటీ చేస్తేనే మంచిదంటున్నారట సదురు నేతలు. అయితే.. ఇలాంటి సూచనలు చేసే వాళ్లలో ఎక్కువ మంది పొత్తు ఉంటే మా టిక్కెట్లు గల్లంతవుతాయని భయపడే వాళ్ళే ఎక్కువగా ఉన్నట్టు తెలిసింది. చివరికి ఎవరి మాట నెగ్గుతుందో? టీడీపీ నాయకత్వం ఫైనల్‌గా ఏ నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

## తప్పిన ఘోర రోడ్డు ప్రమాదం

**గుంటూరు, జూన్ 24 (తీన్మార్ న్యూస్):**

గుంటూరు జిల్లా పొన్నూరు మండలం మునిపల్లె గ్రామ శివారు పెట్రోలు బంకు దగ్గర జిబిసి రోడ్డుపై శనివారం తెల్లవారుజామున శ్రీకృష్ణ ట్రావెల్స్ కు చెందిన బస్సు ఎదురుగా వస్తున్న బైకిస్టును తప్పించబోయి బస్సు రోడ్డు మార్జిన్ లో ఉన్న డివైడర్ ను ఢీకొని రోడ్డుకు అడ్డంగా యూటర్న్ తీసుకుంది. ఈ ఘటనలో బస్సు ముందు భాగం పాక్షికంగా దెబ్బతింది. బస్సు ఒక్క కుదుపులో డివైడర్ ను ఢీకొని యూటర్న్ తీసుకోవడంతో ప్రయాణికులు ఒక్కసారి భయాందోళన చెంది కేకల వేశారు. క్షణాల్లో ఏం జరిగింది అని బస్సులో ప్రయాణికులు అప్రమత్తమ య్యారు. తెల్లవారుజాము కావడం వర్షం పడటంతో రోడ్డుపై రద్దీ లేకపోవడంతో పెను ఘోర ప్రమాదం తప్పింది.

# సింహపురిలో సిగపట్లు

**నెల్లూరు, జూన్ 24 (తీన్మార్ న్యూస్):**

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో మళ్ళీ వైసీపీ జెండా ఎగరవేసేందుకు స్కెచ్ వేస్తోంది ఆ పార్టీ నాయకత్వం. సిట్టింగ్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వైసీపీకి దూరం కావడంతో పార్టీ వ్యవహారాలను పర్యవేక్షించేందుకు నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని సమన్వయకర్తగా నియమించారు. శ్రీధర్ రెడ్డి పార్టీకి దూరమైన తర్వాత? రూరల్ పరిధిలో వైసీపీకి చెందిన 16 మంది ఆదాల వైపునకు వచ్చారు. మరో పదిమంది శ్రీధర్ రెడ్డితోనే కొనసాగుతున్నారు. శ్రీధర్ రెడ్డి వర్గంలోని కార్పొరేటర్ల డివిజన్ లలో తన వర్గానికి చెందిన నేతలను ఇంఛార్జీలుగా నియమిస్తున్నారు ఆదాల. కొన్ని చోట్ల ఇంకా సరైన నేతలు దొరకకపోవడంతో అక్కడ పట్టు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయా డివిజన్ లలో అభివృద్ధి కార్యక్రమాలను ముమ్మరం చేస్తున్నారు. అక్కడ ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలిస్తున్నారు.వారం రోజుల నుంచి ఆదాల దూకుడు పెంచడంతో స్థానిక నేతలు కొందరు ఆయన వైపు చూస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా తానే పోటీ చేస్తానని ఇప్పుడు సహకారం అందిస్తే తర్వాత తాను మరింత సహకరిస్తానని కింది స్థాయి నాయకులకు చెబుతున్నారట ఆదాల. తమ అనుచరులు అటువైపు చూస్తుంటడంతో కోటంరెడ్డి వర్గంలోని కార్పొరేటర్లకు పల్స్‌రేట్ పెరిగిపోతోందట. కొందరు ఆదాలతో ఫోన్‌లో టచ్‌లో ఉంటు?.. మద్దతిస్తామని చెబుతున్నారట. ఇప్పటికే నలుగురు కార్పొరేటర్లు ఆదాల వైపు వెళ్లేందుకు సిద్ధమైనా.. శ్రీధర్ రెడ్డి నుంచి వస్తున్న ఒత్తిడికి తలొగ్గి వెనుకాడుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఆదాల కొత్త స్కెచ్‌లో భాగంగా మొదట మహిళా కార్పొరేటర్ల భర్తలు.. వారి కుటుంబ సభ్యులను తన వైపునకు తిప్పుకుంటున్నారట. కుటుంబ సభ్యులు వచ్చేస్తే? తర్వాత వాళ్ళు రాక ఎక్కడికిపోతారన్నది ఆయన లాజిక్ అట. పైగా ప్రజల్ని, కార్పొరేటర్స్‌ని ఆకట్టుకునేందుకు అక్కడ అభివృద్ధి కార్యక్రమాల జోరు పెంచారట.పనులు జరుగుతుండడంతో ఆ డివిజన్ల ఇన్ఛార్జ్‌లకు ఆర్థికంగా ప్రయోజనం కూడా కలుగుతోంది. అలా ఎన్నికల సమయానికి అన్ని డివిజన్లలో బలమైన వర్గాన్ని సిద్ధం చేసుకోవాలన్నది ఎంపీ వ్యూహంగా చెబుతున్నారు. 2014 నుంచి 2019 వరకూ టిడిపి తరపున నియోజకవర్గ వ్యవహారాలను ఆదాల పర్యవేక్షించారు. ఆ సమయంలో గ్రామీణ ప్రాంతాల్లోని నేతలతో సత్సంబంధాలు కొనసాగించారు. ప్రస్తుతం వైసీపీలో ఉన్నా?అప్పుడు తనకు మద్దతిచ్చిన టీడీపీ నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నట్టు తెలిసింది. మొత్తం మీద సింహపురి సిత్రాలు రాబోయే రోజుల్లో కొత్తగా మారబోతున్నాయి.

# వైఎస్ భారతికి ఏమైంది

**విజయవాడ, జూన్ 24 (తీన్మార్ న్యూస్):**

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సన్మానించింది. ఇదివరకు ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారాయన. అనంతరం పదోన్నతి మీద సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా ఎలివేట్ అయ్యారు. కిందటి నెలలో సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలను కూడా స్వీకరించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ నేపథ్యంలో- ప్రశాంత్ కుమార్ మిశ్రా సన్మాన కార్యక్రమం, ఆయన గౌరవార్థం విందును ఏర్పాటు చేసింది ప్రభుత్వం. విజయవాడలోని ఎ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ కార్యక్రమం ఏర్పాటయింది. గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఏపీ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి, వైఎస్ జగన్ భార్య వైఎస్ భారతి తదితరులు హాజరయ్యారు వైఎస్ జగన్, వైఎస్ భారతి.. తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయం నుంచి విజయవాడకు చేరుకున్నారు. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా.. కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకున్నప్పుడు వైఎస్ జగన్ ఎదురెళ్లి స్వాగతం పలకడం కనిపించింది. ఆయనకు పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి ఆహ్వానించారు. అనంతరం ఆయనను సన్మానించారు. శ్రీవేంకటేశ్వర స్వామి వారి జ్ఞాపికను ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమానికి పలువురు ఏపీ హైకోర్టు న్యాయమూర్తులు, మంత్రులు, శాసన మండలి- శాసన సభ సభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి, పోలీస్ డైరెక్టర్ జనరల్ కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, న్యాయవాదులు, బార్ కౌన్సిల్ సభ్యులు, పలువురు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వైఎస్ భారతి.. చేతికి కట్టుతో కనిపించారు. కుడి చేతికి కట్టు కట్టుకున్నారు. ఆమె చెయ్యి బెణకడం వల్లే కట్టు కట్టుకున్నారు. ఈ గాయం ఎలా అయిందనేది తెలియరావట్లేదు. కుడి చేతి భుజానికి అయిన గాయానికి డాక్టర్ల సలహా మేరకు వైఎస్ భారతి కట్టు కట్టుకున్నారు. కార్యక్రమం మొత్తం ఆమె కట్టుతోనే కనిపించారు. ఇది అందరి దృష్టినీ ఆకర్షించింది. చర్చనీయాంశమైంది.

# నిర్వాసితుల కోసం మహాపాదయాత్ర

**ఏలూరు, జూన్ 24 (తీన్మార్ న్యూస్):**

తరతరాలుగా ఆ భూమితో, ఆ ఊరితో తీరని అనుబంధం. వేకువజామున నిద్ర లేచినప్పటి నుంచి మళ్లీ సేద తీరే వరకు ఆ పల్లెతోనే జీవన ప్రయాణం. అలాంటి ఆ మాతృభూమిని రాష్ట్ర ప్రయోజనాల కోసం త్యాగం చేసి.. పల్లె తల్లి ఒడిలో నుంచి కన్నీటితో బయటికి వచ్చారు. తాము ఇబ్బందులు పడినా.. రానున్న తరాలు బాగు పడతాయనే సదుద్దేశంతో ముందడుగు వేశారు. ఎన్నో కలలతో కట్టుకున్న సొంత ఇంటిని వదిలేసి నిర్వాసితులుగా మారారు. అండగా ఉంటామన్న ప్రభుత్వాలు కంటితుడుపు చర్యలతో సరిపెడుతుంటే.. కష్టాన్ని దిగమింగి కాలంతో పోరాడుతున్నారు. ఇలా రోడ్డున పడిన పోలవరం నిర్వాహసితుల కోసం సీపీఎం పోరు కేక పెట్టింది. నిర్వాసితుల గోడు వినే వరకు కదం తొక్కుతామని ముందుడుగు వేసింది. యాత్ర అడుగులో అడుగేసిన నిర్వాసితుల కన్నీళ్లు ఎరుపెక్కాయి. తమ ఆవేదన ఆలకించాలని నినదించాయి.పోలవరం ప్రాజెక్టు నిర్మిస్తే ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామలంగా ఉంటూ పంటలు సుభిక్షంగా పండుతాయని ఉద్దేశంతో వేల ఎకరాల భూములు, గ్రామాలు ఖాళీ చేసి కట్టుబట్టలతో బయటికి వెళ్లిన అభాగ్యులు కన్నెర్ర చేశారు. పోలవరం నిర్వాసితుల సమస్యలను గాలికి వదిలేసి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, సరైన పునరావాసం కల్పించకుండా కాలం గడుపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పే విధంగా పోరు కేకతో నిర్వాసితులు మహా పాదయాత్రకు కదం తొక్కారు. జాతీయ ప్రాజెక్టును పూర్తి చేసిన బాధ్యత మొదట తమదేనన్న కేంద్ర ప్రభుత్వం నిర్వాసితులకు ఇచ్చే ప్యాకేజీ విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తోందని నిలదీశారు. ప్రాజెక్టు నిర్మాణాలను అంగరంగ వైభవంగా చూపిస్తున్న ప్రభుత్వం.. నిర్వాసితుల వేదనలను ఎందుకు ప్రజలకు వివరించడం లేదని ప్రశ్నించారు. పునరావాసం పూర్తయ్యాకే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఎంతో కలిసి పోరు కేక పెట్టారు.. కళ్లుండి చూడలేని, చెవులుండి వినలేని గుడ్డి, చెవిటి ప్రభుత్వాల్ని మనం ఎన్నుకున్నామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వీ శ్రీనివాసరావు విమర్శించారు. వరదలొస్తే మురుమూరు గ్రామం నీటమునిగే ప్రమాదముందని, 41 కాంటూరులో కలపాలని కోరుతూ అధికారికి మెమోరాండం సమర్పించారు. మురుమూరులో మొత్తం 356 కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. పాదయాత్రకు వైసీపీ కాచవరం నాయకులు సంఘీభావం పలికారు. అనంతరం పల్లూరు గ్రామంలో బహిరంగ సభ నిర్వహించారు.పోలవరం నిర్వాసితులకు పునరావసంతోపాటు పూర్తి పరిహారం చెల్లించాకే గ్రామాలను ఖాళీ చేయించాలని మహా పాదయాత్ర డిమాండ్ చేస్తోంది. పునరావాసం పూర్తయ్యే వరకు ముంపు గ్రామాల్లో సంక్షేమ కార్యక్రమాలు యథావిధిగా కొనసాగించాలని, 1986, 2022 నాటి వరద ముంపు ఆధారంగా ముంపు గ్రామాలు రీ సర్వే చేయాలని, మండలాన్ని యూనిట్ గా తీసుకొని పునరావాసం పరిహారం అర్హులందరికీ ఇవ్వాలని కోరింది. పునరావాసం ఏకకాలంలో అన్ని గ్రామాల్లో పూర్తి చేయాలని, ప్రతి ఎకరాకు రూ.20 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేసింది. గ్రామాలు ఖాళీ చేయించే నాటికి 18 ఏళ్లు నిండిన వారికి ఆర్ అండ్ ఆర్ పరిహారం ఇవ్వాలని, నిర్వాసిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని కోరింది. అల్లూరి సీతారామరాజు జిల్లా నెల్లిపాక నుంచి నిర్వాసితుల మహాపాదయాత్ర ప్రారంభమైంది. పోలవరం నిర్వాసిత గ్రామాల్లో 400 కిలోమీటర్ల మేర 15 రోజులపాటు యాత్ర కొనసాగనుంది. జూలై నాలుగో తేదీన విజయవాడలో మహా ధర్నాతో ఈ పాదయాత్ర ముగుస్తుంది.

# ఆ రెండు పార్టీలు రాజీయేనా

**హైదరాబాద్, జూన్ 24 (తీన్మార్ న్యూస్):**

బీజేపీని ఓడించడానికి కలవాల్సింది పార్టీలు కాదని.. ప్రజలని విపక్షాల సమావేశానికి హాజరవడంపై ఢిల్లీలో మీడియా ప్రతినిధులు ప్రశ్నించనప్పుడు కేటీఆర్ ప్రకటించారు. గెలవాల్సింది పార్టీలు కాదు.. ప్రజలు అని కేసీఆర్ బహిరంగసభల్లో చెప్పినట్లే కేటీఆర్ చెప్పారు. దేశంలో మూడో ప్రత్యామ్నాయం అవసరం ఉందని.. ఫెడరల్ ఫ్రంట్ పెడతానని దేశవ్యాప్తంగా తిరిగిన నేత కేసీఆర్. పార్టీలన్నీ కలిసి రాకపోవడంతో బీజేపీకు ప్రత్యామ్నాయంగా మరో వేదిక ఉండాలని తన పార్టీ పేరుతో భారత రాష్ట్ర సమితిగా మార్చేశారు. కానీ ఇప్పుడు బీజేపీపై యుద్ధానికి ఇతర పార్టీలతో కలిసేందుకు బీఆర్ఎస్ సిద్ధంగా లేదు. పార్టీలు కాదు ప్రజలు కలవాలని అంటున్నారు. ప్రస్తుత పరిస్థితి చూస్తూంటే..కేసీఆర్ బీజేపీతో రాజీపడిపోయారని ఎక్కువ మంది నమ్ముతారు. జాతీయ స్థాయిలో బీజేపీకి వ్యతిరేకంగా పార్టీలు వివిధ అంశాలపై పోరాడుతున్నాయి. అందులో ఢిల్లీ ప్రభుత్వ అధికారాలను తగ్గించేందుకు కేంద్రం తీసుకు వచ్చిన ఆర్డినెన్స్ కూడా ఒకటి. కేజ్రీవాల్ హైదరాబాద్ వచ్చి అడిగితే.. ఆర్డినెన్స్ కు వ్యతిరేకంగా కేసఆర్ వ్యాఖ్యలు చేశారు. కానీ పార్లమెంట్ లో వ్యతిరేకంగా ఓటేస్తామని ప్రకటించలేదు. బీజేపీని ఓడించడమే లక్ష్యంగా బీజేపీపై యుద్ధం ప్రకటించిన కేసీఆర్ ఈ విషయంలో ఆ పార్టీలతో కలవకపోవడం ఆశ్చర్యకరంగా మారింది. తెలంగాణలో కాంగ్రెస్ తమకు ప్రత్యర్థి కాబట్టి ఆ పార్టీతో కలిసి పని చేయమని ..బీఆర్ఎస్ నేతలు వాదించవచ్చు కానీ.. గతంలో రాహుల్ గాంధీపై అనర్హతా వేటు వేసినప్పుడు.. కాంగ్రెస్ పార్టీ తరపున నిర్వహించిన సమావేశాల్లో బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. ఇప్పటికే జాతీయ నేతలు.. ఇతర ప్రాంతీయ పార్టీల నేతలు కేసీఆర్ ను పరిగణనలోకి తీసుకోవడం లేదు. గతంలో పట్నా వెళ్లి మరీ కేసీఆర్.. నితీష్ ను కలిశారు. కానీ ఈ సారి మాత్రం నితీష్ ను కలిసేందుకు కేసీఆర్ ఆసక్తి చూపించడం లేదు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన కార్యక్రమానికి కేసీఆర్ కు ఆహ్వానం కూడా అందలేదు. అంతకు ముందు స్టాలిన్ పుట్టిన రోజు వేడుకలకూ కేసీఆర్‌కు ఆహ్వానం అందలేదు. కేసీఆర్ తరపున జాతీయ రాజకీయ వ్యవహారాలు చక్కబెట్టడంలో కేసీఆర్ కుమార్తె కవిత ముందు ఉంటారు. జాతీయ స్థాయి అంశాలకు సంబంధించి కీలక ప్రకటనలు చేస్తూ ఉంటారు. పార్టీ స్పందన తెలియచేస్తూ ఉంటారు. ఇప్పుడు కవిత కూడా మాట్లాడటం లేదు. దీంతో కేసీఆర్ బీజేపీకి వ్యతిరేకంగా వెళ్లడానికి ఏ మాత్రం సిద్ధం లేరన్న అభిప్రాయానికి వస్తున్నారు. నిజానికి కేసీఆర్ ఇప్పుడు బీజేపీపై వ్యతిరేక వ్యాఖ్యలు చేయకుండా.. యుద్ధం ప్రకటించకుండా ఉండటం బీజేపతో పాటు బీఆర్ఎస్‌కూ నష్టమే. ఎందుకంటే.. రెండు పార్టీల మధ్య ఉద్రిక్తత సడలిపోవడంతో రెండు పార్టీలు ఒక్కటేనన్నప్రచారం

## పశ్చిమ వైసీపీలో దూకుడు

**ఏలూరు, జూన్ 24 (తీన్మార్ న్యూస్):**

పశ్చిమగోదావరి జిల్లాలో గత ఎన్నికల్లో వైసీపీ నెగ్గని రెండు నియోజకవర్గాల్లో ఉండి ఒకటి. ఇక్కడ వైసీపీలో మొదటి నుంచి వర్గపోరు తీవ్రంగానే ఉంది. పార్టీ బలోపేతానికి ఇంఛార్జ్ పదవులు చేపడుతున్న నేతలు.. కేడర్‌ను పట్టించుకోరనే విమర్శలు వినిపిస్తాయి. ఇప్పటికే నియోజకవర్గంలో మూడుసార్లు ఇంఛార్జులను మార్చారు. అయిన్నపటికీ పరిస్థితి మొదటికొస్తుంది తప్పితే మార్పు లేదట. గత ఎన్నికల్లో ఓడిన పీవీఎల్ నరసింహరాజును ఆ మధ్య ఇంఛార్జ్ పదవి నుంచి తప్పించారు. తాజాగా మళ్లీ ఆయనకే పగ్గాలు ఇచ్చారు. దీంతో ఉండి వైసీపీలో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదంటోంది కేడర్.ఉండి వైసీపీ ఇంఛార్జ్‌గా అప్పట్లో మాజీ ఎమ్మెల్యే పాతపాటి సర్రాజు ఉండేవారు. ఆయన 2014లో ఓడిపోవడంతో.. 2019లో సర్రాజును కాదని.. పీవీఎల్ నరసింహారాజును బరిలో దించింది పార్టీ. ఈ మార్పు వర్కవుట్ కాలేదు. ఉండిలో పార్టీ నేతల మధ్య సమన్వయం లేదని భావించిన వైసీపీ పెద్దలు నరసింహారాజును తప్పించి.. గోకరాజు రామరాజును ఇంఛార్జ్‌గా నియమించారు. ఏమైందో ఏమో.. రామరాజును తప్పించి మళ్లీ నరసింహరాజును తెరపైకి తీసుకొచ్చింది పార్టీ. అసలే గ్రూపుల గోలతో ఇబ్బంది పడుతున్న తరుణంలో పీవీఎల్‌కు మళ్లీ ఎందుకు పగ్గాలు అప్పగించారన్నది కేడర్ ప్రశ్న. ఆయన గ్రూపులను ప్రోత్సహిస్తారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడూ అదే జరుగుతుందని భయపడుతున్నారట. అసలు ఈ పంచాయితీ మనకెందుకు అని భావిస్తున్న కొందరు నేతలు తాజా పరిణామాలు రుచించక పార్టీ మారే ఆలోచనలో ఉన్నారట.వైసీపీ గ్రామ కమిటీలలో పార్టీ కోసం పని చేసిన వారికి కాకుండా.. తనకు అనుకూలంగా ఉన్నవారికే నరసింహారాజు చోటు కల్పించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ కమిటీలపై వైసీపీ జడ్పీటీసీ, ఎంపీటీసీలకు కూడా సమాచారం లేదట. ఉండిలో వైసీపీ బలోపేతం కోసం మాజీ ఎమ్మెల్యే పాతపాటి సర్రాజుకు క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇచ్చారు. పీవీఎల్ నరసింహారాజు డీసీసీబీ ఛైర్మన్‌ను చేశారు. నియోజకవర్గంలో గోకరాజు రామరాజు కుటుంబానికి పట్టు ఉంది. ఇంతచేసినా ఉండిలో వైసీపీకి తేడా కొట్టడానికి కారణం సమన్వయ లోపమే అన్నది కేడర్ చెప్పే మాట. పదవుల్లో ఉన్న నేతలు కేడర్‌ను చేరదీయకపోవడం.. కేడర్ విశ్వసించేలా పనులు చేపట్టకపోవడం పెద్దలోటుగా చెబుతున్నారు. ఇప్పుడు పాత రాజుగారే మళ్లీ ఇంఛార్జ్‌గా వచ్చారు. మరి.. గతంలోలా వర్గాలను ప్రోత్సహిస్తారో? లేక అందరినీ కలుపుకొని వెళ్తారో చూడాలి.

## మిర్చి...మూడు నెలల్లో రూ.4,500 పెరుగుదల

**గుంటూరు, జూన్ 24 (తీన్మార్ న్యూస్):**

ఎండు మిర్చి ధర రోజు రోజుకూ పెరుగుతోంది. మార్కెటింగ్ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల నేపథ్యంలో దళారుల ప్రమేయం తగ్గి, వాస్తవ ధరలు రైతులకు అందుతున్నాయి. చీడపీడల కారణంగా ఏడాది పంట దిగుబడులు తగ్గినా.. ధరలు పెరుగుతుండటం రైతన్నలకు ఊరటనిస్తోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా 341 మిర్చి రకం ధర ఏకంగా క్వింటాల్ రూ.26 వేలకు చేరింది. దీంతో కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసిన ఎండు మిర్చిని కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ఎగబడుతున్నారు. మిర్చి పైరుకు గత ఏడాది తెగుళ్లు సోకడంతో దిగుబడులు గణనీయంగా తగ్గాయి. ఇదే సందర్భంలో ఎగుమతులు పెరిగాయి. బంగ్లాదేశ్ వంటి దేశాలకు సైతం ఎగుమతి కావడం, దేశీయంగా డిమాండ్ పెరగడంతో ధరలు ఎగబాకుతున్నాయి. దీంతో పాటు నాణ్యమైన సరుకు లభ్యత తక్కువ ఉండటం ధరల పెరుగుదలకు కారణమని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. విదేశాలకు ఎగుమతి అయ్యే తేజ, బాడిగ రకాల మిర్చికి గతంలో అధిక ధర ఉండేది. అందుకు భిన్నంగా ప్రస్తుతం 341 రకం మిర్చికి డిమాండ్ పెరిగింది. ఫలితంగా ఈ రకం మిర్చి ధర కనీవినీ ఎరుగని రీతిలో ఎగబాకుతోంది. మార్చి నెలలో 341 మిర్చి క్వింటాల్ రూ.21,500 ధర పలికి రికార్డు సృష్టించింది. ఈ ధర క్రమంగా పెరుగుతూ.. ప్రస్తుతం రూ.26 వేలకు చేరింది. రానున్న రోజుల్లో ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. గుంటూరు, నడికుడి, ఖమ్మం, వరంగల్ మార్కెట్లలో నాణ్యత గల అన్ని రకాల మిర్చి ధరలు పెరుగుతున్నాయి. క్వింటాల్‌కు సగటున రూ.20 వేలకు పైగా పలుకుతున్నాయి. ఎన్టీఆర్ జిల్లా నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాల్లోని కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసిన మిర్చిని సైతం కొనేందుకు వ్యాపారులు ఎగబడటంతో సందడి నెలకొంది. గుంటూరు, ప్రకాశం, కృష్ణా, కర్నూలు, తెలంగాణలోని వరంగల్, ఖమ్మం, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాల్లో 341 రకం మిర్చిని సాగు చేస్తారు. చిక్కటి ఎర్ర రంగు కలిగి ఉండే ఈ రకాన్ని కారం తయారీలో ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. దేశీయంగా పచ్చళ్ల తయారీతోపాటు, గృహావసరాలకు వాడుకోవడానికి ఎక్కువగా ఇష్టపడతారు. ఉత్తర భారతదేశంలో ఈ రకానికి మంచి డిమాండ్ ఉంది. కొత్త పంట నవంబర్ వరకు వచ్చే అవకాశం లేకపోవడంతో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

## అడ్డూ, అదుపు లేకేండా అక్రమ నిర్మాణాలు

**విశాఖపట్నం, జూన్ 24 (తీన్మార్ న్యూస్):**

విశాఖలో అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని జీవీఎంసీ కమిషనర్ చెబుతున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ కింద స్థాయి అధికారులు పెడ చెవిన పెడుతున్నారు. జోన్ 5లో డోర్ 44 - 15 - 99 లో స్టిల్ టు జి ప్లస్ టు అనుమతులు తీసుకొని అంతకు మించి అంతస్తులు అక్రమంగా నిర్మిస్తున్నారు. బీపే నెంబర్ 1086/5894/జి5/ఇఓ /2022లో 100 గజాల్లో భవనాన్ని నిర్మిస్తున్నట్టు ప్లాన్‌లో చూపించారు. అయితే 170 గజాల స్థలంలో భవన నిర్మాణాన్ని నిర్మిస్తున్నారు. ఆ భవనానికి దక్షిణ భాగంలో ఉన్న గెడ్డను సైతం పది అడుగులు ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారు.అయితే సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు కళ్లకు గంతలు కట్టుకొని వ్యవహరిస్తున్నారనే విమర్శలు స్థానికంగా వినిపిస్తున్నాయి. అనుమతులు తీసుకున్న సమయంలో పునాదులు తీసేటప్పుడు ప్లానింగ్ అధికారులు పోస్ట్ వెరిఫికేషన్ చేసి, 30 అడుగుల రోడ్డు, మినిమం ఒక మీటరు సెట్ బ్యాక్ ఉన్నాయో లేదో పరిశీలించి నిర్మాణానికి ఒకే చెప్పాల్సి ఉంది. భవన యజమాని, ప్లానింగ్ అధికారులకు భారీ మొత్తంలో మామూళ్లు ముట్టచెప్పడంతో చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. వార్డు సచివాలయం ప్లానింగ్ సెక్రెటరీ కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదనే విమర్శలు ఉన్నాయి. దీనిపై కమిషనర్ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# నేడు భారత మాజీ ప్రధాని వీపీ సింగ్ జయంతి

విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ భారతీయ రాజకీయ నాయకుడు, భారత దేశ ఏడవ ప్రధానమంత్రిగా 1989 నుండి 1990 వరకు పనిచేసాడు. మండల్ కమిషన్ నివేదిక ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలలో వెనుకబడిన కులాలకు 27% రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయించిన ప్రధాని. విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ 1931 జూన్ 25 న మండా ఎస్టేట్ ను పరిపాలించిన రాజపుత్ర జమిందారీ కుటుంబంలో జన్మించాడు. అతను డెహ్రాడూన్ లోని కలనల్ బ్రౌన్ కేంబ్రిడ్జ్ స్కూలులో విద్యాభ్యాసం చేసాడు. అలహాబాద్, పూణె విశ్వవిద్యాలయాలలో చదివాడు. 1969లో ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున సభ్యుడయ్యాడు. అతను 1971 లో లోక్‌సభకు ఎన్నికయ్యాడు. 1974 లో ప్రధానమంత్రి ఇందిరా గాంధీ మంత్రి వర్గంలో వాణిజ్య శాఖ ఉపమంత్రిగా ఎన్నుకోబడ్డాడు. 1976 నుండి 1977 వరకు వాణిజ్య శాఖామంత్రిగా తన సేవలనందించాడు. 1980లో జనతా పార్టీ తరువాత ఇందిరా గాంధీ మరల ఎన్నుకోబడినప్పుడు, ఇందిరా గాంధీ అతనిని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా నియమించింది. ముఖ్యమంత్రిగా (1980?82) అతను ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని నైఋతి ప్రాంత జిల్లాలలోని గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా తీవ్రమైన సమస్య అయిన బందిపోటు దొంగతనాలను తగ్గించే కార్యక్రమాలు చేసాడు. సమస్యను అదుపుచేసే క్రమంలో వ్యక్తిగత వైఫల్యం పొందినందుకు గాను రాజీనామా చేసినపుడు, అతను జాతీయ స్థాయిలో మంచి పేరు పొందాడు. 1983 లో ఈ ప్రాంతంలో అత్యంత భయానకమైన బందిపోటు దొంగలు లొంగిపోవటాన్ని అతను వ్యక్తిగతంగా పర్యవేక్షించినపుడు కూడా జాతీయ ప్రచారాన్ని పొందాడు. కాంగ్రెస్ పార్టీ నుండి బయటికి వచ్చిన తరువాత సింగ్ అరుణ్ నెహ్రూ, అరిఫ్ మొహమ్మద్ ఖాన్ లతో కలసి జనమోర్చా పేరుతో ప్రతిపక్ష పార్టీని ప్రారంభించాడు. అతను అలహాబాద్ లోక్‌సభకు జరిగిన ఉపన్నికలలో సునీల్ శాస్త్రిని ఓడించి తిరిగి ఎన్నుకయ్యాడు. 1988 అక్టోబరు 11 న జనతాపార్టీ సంకీర్ణం నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ జన్మదినం సందర్భంగా రాజీవ్ గాంధీని వ్యతిరేకించే పార్టీలైన జనమోర్చా, జనతాపార్టీ, లోక్ దళ్, కాంగ్రెస్ (ఎస్) పార్టీలను కలిపి జనతాదళ్ పార్టీని స్థాపించాడు. జనతాదళ్ పార్టీకి అధ్యక్షుడైనాడు. ద్రవిడ మున్నేట్ర ఖగజం, తెలుగు దేశం పార్టీ, అసోం గణపరిషత్ వంటి ప్రాంతీయ పార్టీలతో కలసి జనతాదళ్ పార్టీ నేషనల్ ఫ్రంట్ పేరుతో సంకీర్ణ దళం ఏర్పడినది. దీనికి వి.పి.సింగ్ కన్వీనరుగా, ఎన్.టి.రామారావు అధ్యక్షునిగా, పర్వతనేని ఉపేంద్ర జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు. 1989 సార్వత్రిక ఎన్నికలలో నేషనల్ ఫ్రంటు కాంగ్రెస్ వ్యతిరేక పక్షాలైన భారతీయ జనతా పార్టీ, వామపక్ష పార్టీల (రెండు ప్రధాన ప్రతిపక్ష పార్టీలను)తో కలసి సీట్ల సర్దుబాటు చేసుకొని పోటీ చేసింది. నేషనల్ ఫ్రంటు వారి మిత్ర పక్షాలతో కలసి కనీస మెజారిటీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని నిశ్చయించింది. అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ అద్వానీల నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్కిస్టు), కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా వంటి వామపక్షాలు ప్రభుత్వం బయటి నుండి మద్దతు ఇవ్వడంతో ప్రభుత్వం ఏర్పడింది.పార్లమెంటు సెంట్రల్ హాల్ లో 1989 డిసెంబరు 1 జరిగిన సమావేశంలో సింగ్ ప్రధానమంత్రి అభ్యర్థిగా దేవీలాల్ ను ప్రతిపాదించాడు. రాజీవ్ గాంధీకి వ్యతిరేకంగా స్వచ్ఛమైన ప్రత్యామ్నాయంగా సింగ్ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఉండాలని కాంగ్రెస్ వ్యతిరేక పక్షాలు భావించినప్పటికీ అతను దేవీలాల్ ను ప్రతిపాదించాడు. చౌధురి దేవీలాల్ హర్యానా లోని జాట్ వర్గానికి చెందిన నాయకుడు. అతను ప్రధానమంత్రి అభ్యర్థిత్వాన్ని త్రోసిపుచ్చాడు. కానీ ప్రభుత్వానికి "ఎల్డర్ అంకుల్" గా ఉండటానికి మొగ్గు చూపాడు. అపుడు వి.పి.సింగ్ ప్రధానమంత్రి అయ్యాడు. వి.పి.సింగ్ 1989 డిసెంబరు 2 న భారత దేశ 7వ ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టాడు. వి.పి. సింగ్ 1989 డిసెంబరు 2 నుండి 1990 నవంబరు 10 వరకు ఒక సంవత్సరం లోపే ప్రధానమంత్రిగా పనిచేసాడు. ఇంతలో, భారతీయ జనతా పార్టీ తన అజెండా ముందుకు తెచ్చింది. వాస్తవానికి బాబ్రీ మసీదు ఉన్న స్థానం శ్రీరామజన్మస్థానం అంటూ 1982లోనే విశ్వ హిందూ పరిషత్ రామజన్మభూమి ఉద్యమాన్ని చేపట్టింది. 1989లో జరిగిన భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో దీనిపై ఒక తీర్మానం చేసి ఆమోదించారు. 1989లో ఈ ఉద్యమం మరింత ఊపందుకుంది. 1990లో ఉత్తరాది రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అద్యక్షుడు లాల్ కృష్ణ అద్వానీ ప్రమోద్ మహాజన్ తో కలసి రథయాత్ర చేయాలని నిర్ణయించాడు. 10,000 కిలోమీటర్ల రథయాత్ర చేసి అక్టోబర్ 30న అయోధ్య చేరుకోవాలని ప్రణాళిక వేసుకున్న రథయాత్ర అయోధ్యకు చేరక ముందే సమస్తిపూర్ వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు అధ్వానీ అరెస్టుకు సింగ్ ఆదేశించాడు. అధ్వానీ రథయాత్ర ఆగిపోయింది. కరసేవను అధ్వానీ వాయిదా వేసుకున్నాడు. దీని ఫలితంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించడంతో లోక్‌సభలో సింగ్ అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొన్నాడు. అతను ఉన్నతమైన నైతిక విలువలతో దేశ లౌకికవాదంకోసం నిలబడ్డాననీ, తన బలంతో బాబ్రీ మసీదును కాపాడగలిగానని, ఇది ప్రాథమిక సూత్రాలను సమర్థిస్తుందని తెలిపాడు. అతను 142?346 ఓట్లతో అవిశ్వాసంలో ఓడిపోయే ముందు "మీరు ఎటువంటి భారతదేశాన్ని కోరుకుటున్నారు?" అని విపక్షాలను పార్లమెంటులో ప్రశ్నించాడు. నేషనల్ ఫ్రంటులోని కొన్ని పార్టీలు, వామపక్షాలు మాత్రమే అతనిని సమర్థించాయి. సింగ్ 1990 నవంబరు 7 న తన పదవికి రాజీనామా చేసాడు. వి.పి.సింగ్ ఎముకల మజ్జ క్యాన్సర్, మూత్రపిండాల వైఫల్యంతో బాధపడి 2008 నవంబరు 27 న న్యూఢిల్లీ లోని అపోలో ఆసుపత్రిలో మరణించాడు. 2008 నవంబరు 29 న అలహాబాదు లోని గంగా నదీ తీరంలో దహనం చేసారు.అతని కుమారుడు అజేయ సింగ్ అంత్యక్రియలను నిర్వహించాడు.

## హీటెక్కిన కాపు రాజకీయం

**విజయవాడ, జూన్ 24 (తీన్మార్ న్యూస్):**

ఏపీలో కాపు రాజకీయం హీటెక్కింది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ వారాహి యాత్రలో కాపు నేతలపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. దీంతో కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం చాలా రోజులు తర్వాత రాజకీయాల్లో యాక్టివ్ అయ్యారు. ప్రశాంతంగా కనిపించే కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభంలో ఆవేశం కట్టలు తెగింది.. నిరసనలు తప్ప విమర్శలకు సైతం దూరంగా ఉండే పెద్దాయన ఒక్కసారిగా సవాళ్లు విసిరారు. రాజకీయాలు వదిలేసిన ఆయన మళ్లీ పోటీకి సై అంటున్నారు. ఎక్కడ చెడిందో కానీ.. ఈ ఇద్దరి మధ్య యుద్ధం ఏపీ రాజకీయాలను కుదిపేస్తోంది. ఇందులో పార్టీలు, వ్యక్తులు, సినిమా ప్రముఖులు సైతం ఎంట్రీ ఇవ్వడం సంచలనంగా మారింది. ఏపీలో కాపు రాజకీయం కొత్త మలుపు తిరుగుతోంది. కాపు వర్సెస్ కాపు యుద్ధం మొదలైంది. కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ తనదైన లేఖలతో జనసేనను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. పిఠాపురం నుంచి తనపై పోటీకి సిద్ధపడాలని పవన్ కల్యాణ్‌కు సవాల్ చేశారు ముద్రగడ. కాకినాడ ఎమ్మెల్యేతో కలిపి తనను ఎందుకు తిట్టారని ప్రశ్నించారు. శక్తి..పౌరుషం మీకు ఉన్నాయని భావిస్తున్నానంటూ తీవ్రంగా లేఖ రాశారు ముద్రగడ. కాపుల గురించి మాట్లాడే అర్హత ఉందా అని పవన్ ను ముద్రగడ ప్రశ్నించడం ఏపీ రాజకీయాల్లో సంచలనంగా మారింది. వంగవీటి రంగా హత్య నుంచి నిన్నటి ద్వారంపూడి ఇష్యూ వరకూ అన్ని అంశాలను లేఖలో ప్రస్తావించిన ముద్రగడ లేఖ ఇప్పుడు కలకలం రేపుతోంది.మరోవైపు పవన్ కల్యాణ్ పై తీవ్ర ఆరోపణలు చేశారు పోసాని కృష్ణమురళి. కాపుల్లో గొప్ప నాయకుడిగా ఉన్న ముద్రగడను తిడుతూ చంద్రబాబును పవన్ కల్యాణ్ పొగడటం వింతగా ఉందన్నారు పోసాని. కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని.. ఇందులో భాగంగానే ముద్రగడపై పవన్‌ను విమర్శలు చేస్తున్నారన్నారు సజ్జల. ముద్రగడ వెనుక వైసీపీ ఉందనేది అవాస్తవమన్న సజ్జల.. ముద్రగడ కాపులకోసం పనిచేసే వ్యక్తి అన్నారు. ముద్రగడ లేఖ వెనక వైసీపీ ఉందంటోంది జనసేన. ఏవరో రాసిస్తే సంతకాలు చేస్తున్నారని ఆరోపించారు ఈ పార్టీ నాయకులు. మొత్తానికి గోదావరి తీరంలో కాపు రాజకీయం రసవత్తరంగా నడుస్తోంది. పవన్ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. దీంతో పవన్ అభిమానులు ముద్రగడను టార్గెట్ చేశారు. సోషల్ మీడియా వేదికగా ఆయనపై ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇందుకు ముద్రగడ కూడా అంతే స్థాయిలో కౌంటర్ ఇస్తున్నారు. ఇక పవన్ కల్యాణ్‌పై తాను పోటీ చేస్తానని ముద్రగడ సవాల్ విసిరారు.ఈ నేపథ్యంలో ముద్రగడ పద్మనాభంపై కాపు సీనియర్ నాయకుడు హరిరామజోగయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ధికోసమే ముద్రగడ పద్మనాభం కాపు ఉద్యమం చేపట్టారన్నారు. కాపు రిజర్వేషన్ల కోసం ముద్రగడ చేసింది సున్నానేనని విమర్శించారు. ముద్రగడకు పవన్ విమర్శించే స్థాయి లేదని హరి రామ జోగయ్య వ్యాఖ్యానించారు. కాపుల కోసం పవన్ కల్యాణ్ పార్టీ పెట్టలేదని చెప్పారు. ప్రజల్లో మార్పు తీసుకొచ్చేందుకే పవన్ రాజకీయాల్లోకి వచ్చారని హరిరామ జోగయ్య పేర్కొన్నారు.

## ఐ ప్యాక్ లో ముగ్గురు మాజీ మంత్రులు

**విజయవాడ, జూన్ 24 (తీన్మార్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల కసరత్తు మొదలు పెట్టింది. ఈ క్రమంలోనే ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో నివేదికలు చెప్పించుకుంటూ అభ్యర్థుల విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. తాజాగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యేల పనితీరుపై సమీక్ష నిర్వహించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇందులో 15 మంది ఎమ్మెల్యేల పనితీరు సంతృప్తికరంగా లేదని తేలినట్టు పేర్కొన్నారు. పనితీరు సరిగ్గా లేని వారికి వ్యక్తిగతంగా రిపోర్టులు పంపి, వారితో మాట్లాడతానని, అప్పటికి వారి పనితీరు మారకపోతే టికెట్లు ఇవ్వలేనని సీఎం జగన్ స్పష్టం చేశారు. అయితే వైయస్ జగన్మోహన్ రెడ్డి పనితీరు బాగోలేదు అని చెప్పిన ఎమ్మెల్యేలలో మాజీ మంత్రులు కూడా ఉన్నారని సమాచారం. ఎమ్మెల్యేలతో నిర్వహించిన వర్క్ షాప్ లో కొంతమందికి టికెట్లు అనుమానమేనని ముందుగానే తేల్చేశారు సీఎం జగన్మోహన్ రెడ్డి అయితే ఆ పదిహేను మందిలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, కొడాలి నాని, పేర్ని నాని పేర్లు ఉన్నట్టుగా ప్రస్తుతం చర్చ జరుగుతోంది. ఏపీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి కోసం ప్రతిపక్ష టీడీపీని, జనసేనను, బీజేపీని తూర్పారబట్టే ముగ్గురు మాజీ మంత్రుల పేర్లు ఈ లిస్టులో ఉండటం నిజంగా వారికి షాక్ అనే చెప్పాలి.. ప్రతిపక్ష పార్టీలపై చీటికిమాటికి విరుచుకు పడే ఈ ముగ్గురు మాజీ మంత్రులు సీఎం జగన్ మోహన్ రెడ్డి టికెట్ ఇవ్వకపోతే ఏ పార్టీలోకి వెళ్ళలేని పరిస్థితి. టికెట్ ఇవ్వకుంటే, మంత్రులుగా పనిచేసిన వీరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో ఇమడలేని పరిస్థితి. దీంతో తాజా పరిణామాలతో వీరికి ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్నట్టుగా ఉందని పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతుంది. ప్రజా క్షేత్రంలో పని చేసి ప్రజల మద్దతు పొందితే ఆలోచిస్తానని సీఎం జగన్ చెప్తున్నా వీరికి ప్రజా మద్దతు దొరుకుతుందా? అనేది కూడా పెద్ద ప్రశ్నే. ఏది ఏమైనా జగన్మోహన్ రెడ్డి కోసం ఏమైనా చేస్తామని చెప్పే వీరు, సీఎం జగన్మోహన్ రెడ్డి ఒకవేళ టికెట్ ఇవ్వకపోతే ఏం చేస్తారు? సైలెంట్‌గా ఉంటారా లేక పక్క చూపులు చూస్తారా? అన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

## సీఎన్జీ బస్సులతో పర్యావరణం

**విశాఖపట్నం, జూన్ 24 (తీన్మార్ న్యూస్):**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా సీఎన్‌జీ బస్సులు నడుపుతూ ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తోంది విశాఖ వ్యాలీ స్కూల్. ఇటీవల పాఠశాల యాజమాన్యం కంప్రెస్ట్ నేచురల్ గ్యాస్ (సీఎన్‌జీ)తో నడిచే ఆరు బస్సులను కొనుగోలు చేసింది. పాఠశాల విద్యార్థుల కోసం ఈ బస్సులను నడుపుతోంది. కొన్నేళ్లుగా నడుస్తున్న బస్సులు మరమ్మతులకు గురి కావడంతో.. వాటి స్థానంలో డీజిల్‌తో నడిచేవి కాకుండా సీఎన్‌జీ బస్సులు కొనుగోలు చేసింది.డీజిల్‌తో నడిచే బస్సుల కారణంగా అధిక శాతం నల్లని పొగ బయటకు వస్తుంది. దీని వల్ల పర్యావరణానికి చాలా నష్టం. అదే సీఎన్‌జీ బస్సులతో నగరానికి కాలుష్య ముప్పు తక్కువ. అందులో భాగంగానే విశాఖ వ్యాలీ పాఠశాల యాజమాన్యం సీఎన్‌జీ బస్సులను కొనుగోలు చేసి.. ప్రైవేట్ పాఠశాలలకు ఆదర్శంగా నిలిచింది. సాధారణంగా డీజిల్‌తో నడిచే బస్సుల కంటే ఈ బస్సులు ఎక్కువ మైలేజీ ఇస్తాయని డ్రైవర్లు చెబుతున్నారు.డీజిల్ బస్సులు లీటర్‌కు 5 నుంచి 6 కిలోమీటర్లు నడుస్తాయి. అదే సీఎన్‌జీ బస్సులు ఓ కిలో గ్రాము గ్యాస్‌తో 7 నుంచి 8 కిలోమీటర్ల దూరం నడుస్తాయని చెబుతున్నారు. వీటి వల్ల కార్బన్ డయాక్సైడ్ చాలా తక్కువగా వెలువడుతుంది.

## భారత క్రికెట్ చరిత్రలో మరుపురాని జ్ఞాపకం

- **1983లో క్రికెట్ వరల్డ్ కప్ గెలిచిన భారత్**
- **తొలి ప్రపంచకప్ సాధించి నేటికి 40 ఏళ్లు**

జూన్ 25, 1983.. భారత క్రికెట్ చరిత్రలో ఈ తేదీ ఒక సంచలనం. భారత క్రికెట్ అభిమానులకు ఒక మరుపురాని జ్ఞాపకం. సరిగ్గా ఇదే తేదీన 40 ఏళ్ల కిందట కపిల్ దేవ్ సారథ్యంలోని భారత క్రికెట్ జట్టు లార్డ్స్ మైదానంలో ఒక అద్భుతాన్ని ఆవిష్కరించింది. అభేద్యమైన వెస్టిండీస్ జట్టును ఫైనల్‌లో మట్టికరిపించి.. ప్రపంచకప్‌ను ఒడిసిపట్టింది. మొట్టమొదటి విశ్వ క్రికెట్ కిరీటాన్ని స్వదేశానికి సగర్వంగా తీసుకొచ్చింది. 40 వసంతాల కిందటి ఈ అద్భుత విజయమే.. భారత క్రికెట్‌ను సమూలంగా మార్చివేసిందని చెప్పవచ్చు. ఈ ప్రపంచకప్ విజయం ప్రపంచ క్రికెట్‌లో భారతదేశ ఉనికిని బలంగా చాటింది. భారత క్రికెట్ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన ఘట్టమిది. ఎలాంటి అంచనాలు లేకుండానే ఇంగ్లండ్ గడ్డపై అడుగుపెట్టిన కపిల్ సేన అద్భుతమైన ఆటతీరుతో 17 రోజుల్లో చరిత్రను తిరగరాసి జగజ్జేతగా నిలిచింది. ఆ విజయంతోనే దేశంలో క్రికెట్ దశ మారి యువతను క్రికెట్ బ్యాట్ వైపు మళ్లేలా చేసింది. 1975లో జరిగిన తొలి ప్రపంచకప్‌లో భారత్ 3 మ్యాచ్‌లలో ఒకటే, అదీ ఎవరూ పట్టించుకోని ఈస్ట్ ఆఫ్రికాపై గెలిచింది. ఆ తరువాత 1979లో జరిగిన రెండో ప్రపంచకప్‌లో ఆ విజయం కూడా దక్కకుండా ఇంటి బాట పట్టింది. వరల్డ్‌కప్‌లు మినహాయించి అప్పటి వరకు కేవలం 10 వన్డే సిరీస్‌లే ఆడిన భారత్ సొంతగడ్డపై 2 మాత్రమే గెలిచి, మిగతా 8 ఓడింది. ఇలాంటి నేపథ్యంతో బరిలోకి దిగిన 1983 ప్రపంచకప్‌లో అడుగుపెట్టింది. కపిల్‌దేవ్ బృందంపై ఎలాంటి అంచనాలు లేవు. అయితే అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తారనే సామెతనే నిజం చేస్తూ, అందరి లెక్కలను తలకిందులు చేస్తూ తుదిపోరుకు భారత్ అర్హత సాధించింది. అప్పటికే రెండుసార్లు ప్రపంచకప్ నెగ్గి జోరుమీదున్న వెస్టిండీస్‌తో భారత జట్టు తొలి మ్యాచ్ ఆడాల్సి వచ్చింది. మైదానంలో దిగాక కపిల్ డెవిల్స్ విశ్వరూపం ప్రదర్శించింది. అప్పటి వరకు తూర్పుఆఫ్రికా వంటి చిన్న జట్టుపై తప్ప ప్రపంచకప్‌లో ఒక్క మ్యాచ్ కూడా నెగ్గని భారత్.. వెస్టిండీస్‌పై ఘనవిజయం సాధించడం మన జట్టులో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది.అదే ఊపులో రెండో మ్యాచ్‌లో జింబాబ్వేను ఓడించిన కపిల్ సేన తర్వాతి రెండు మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియా, వెస్టిండీస్ చేతిలో ఘోర పరాజయం పాలైంది. అయినా వెరవక ఆ తరువాత జింబాబ్వేపై అద్భుత విజయం సాధించింది. 17 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయిన జట్టును కపిల్ దేవ్ 138 బంతుల్లో 175 నాటౌట్; 16 ఫోర్లు, 6 సిక్సర్లు కొట్టి ఒంటి చేత్తో ఒడ్డున పడేశాడు. ఆ గెలుపుతో స్ఫూర్తి పొందిన భారత్.. చివరి లీగ్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాను చిత్తుచేసి సెమీఫైనల్లో అడుగుపెట్టింది. సెమీస్‌లో ఇంగ్లండ్‌ను ఓడించి తొలిసారి వరల్డ్ కప్ లో ఫైనల్ కు చేరింది టీమ్‌ఇండియా. జూన్ 25న జరిగిన ఫైనల్లో అద్భుతాన్ని ఆవిష్కరించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన కపిల్ సేన ప్రత్యర్థి ముందు స్వల్ప లక్ష్యాన్నే ఉంచినా స్ఫూర్తిదాయక బౌలింగ్‌కు తోడు కపిల్ ఫీల్డింగ్ విన్యాసాలతో విశ్వవిజేతగా నిలిచింది. విండీస్ దిగ్గజం వివియన్ రిచర్డ్స్ ఇచ్చిన క్యాచ్‌ను దాదాపు 20 అడుగుల దూరం వెనక్కి పరిగెడుతూ కపిల్ దేవ్ అందుకోవడంతో స్టేడియం మారుమోగిపోయింది. ముందుగా బ్యాటింగ్ చేసి 183 పరుగులకే కుప్పకూలడంతో ఇక ఆశలు లేకపోయాయి. కానీ కపిల్ డెవిల్స్ మాత్రం తమపై నమ్మకం కోల్పోలేదు. తమ సర్వశక్తులూ ఒడ్డి వెస్టిండీస్ జట్టును 140 పరుగులకే ఆలౌట్ చేసింది. 43 పరుగుల తేడాతో మ్యాచ్ గెలిచి విశ్వవిజేతగా నిలిచిన క్షణాన లార్డ్స్ మైదానం భారత అభిమానుల హోరుతో ఊగిపోయింది.

## దేశంలో కొత్త విద్యుత్ ఛార్జీలు

**న్యూఢిల్లీ, జూన్ 24 (తీన్మార్ న్యూస్):**

త్వరలోనే దేశంలో కొత్త విద్యుత్ ఛార్జీలు అమల్లోకి రాబోతున్నాయి. వీటి ప్రకారం పగటి పూట విద్యుత్ ఛార్జీలు 20 శాతం మేర తగ్గనుంచగా.. రాత్రిపూట 20 శాతం మేర విద్యుత్ ఛార్జీలు పెరగనున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన కొత్త విద్యుత్ నియమాలను కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. విద్యుత్ వినియోగాన్ని సమతౌల్యం చేయడానికి వాడుక సమయాన్ని పీక్ అవర్స్, టైమ్ ఆఫ్ డే గా విభజిస్తారు. టైమ్ ఆఫ్ డేలో వినియోగం తక్కువ ఉంటుంది కాబట్టి ఆ సమయంలో వాడే విద్యుత్తుకు తక్కువ రుసుం వసూలు చేయాలని కేంద్రం పేర్కొంది. ఎలాంటి వినియోగదారులకు ఎప్పటి నుంచి ఈ నిబంధనను వర్తింపజేయాలో ఇందులో పూర్తిగా వివరించింది. పది కిలో వాట్లకు మించి డిమాండ్ ఉన్న వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులకు 2024 ఏప్రిల్ ఒకటవ తేదీ లోపు టైమ్ ఆఫ్ డే టారిఫ్ అమలు చేయాలని స్పష్టం చేసింది. వ్యవసాయ దారులు మినహా ఇతర వినియోగదారుల అందరికీ ఈ నిబంధనను 2025 ఏప్రిల్ 1వ తేదీలోపు వర్తింపజేయాలని పేర్కొంది. ఏడాది తర్వాత వ్యవసాయ రంగం మినహా, మిగతా అన్ని రంగాల విద్యుత్ వినియోగదారులకు ఈ నియమాన్ని వర్తింపజేయనున్నట్లు వెల్లడించింది. సౌర విద్యుత్ చౌకని, సోలార్ విద్యుత్ ఉత్పత్తి అయ్యే పగటి సమయాల్లో విద్యుత్ ఛార్జీలు తక్కువగా ఉంటాయని తెలుస్తోంది. తద్వారా వినియోగదారులకు ప్రయోజనం చేకూరుతుందని కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్కే సింగ్ తెలిపారు. సౌర శక్తి అందుబాటులో లేని రాత్రి సమయాల్లో థర్మల్, హైడ్రో, గ్యాస్ ఆధారిత ప్లాంట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని వెల్లడించారు. సౌర విద్యుత్ ఉత్పత్తి కంటే వాటి ఖర్చులు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. ఈక్రమంలోనే రాత్రి వేళ విద్యుత్ ఛార్జీలను ఇది ప్రతిబింబిస్తుందని అన్నారు. 2030 నాటికి శిలాజాయేతర ఇధనాల శక్తి సామర్థ్యాన్ని 35 శాతం చేరేందుకు ఈ విధఆనం సహాయ పడుతుందని కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్కే సింగ్ తెలిపారు. అలాగే 2070 నాటికి సున్నా ఉద్గారాల లక్ష్యానికి అనుగుణంగా ఈ దిశగా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. కాగా కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఈ విధానం వల్ల సోలార్ విద్యుత్ వ్యవస్థ ఉన్న వినియోగదారులకు మేలు జరగనుంది. అలాగే పగటి పూట వినియోగించే విద్యుత్ కు తక్కువ ఛార్జీలు, రాత్రి వేళ వినియోగించే లైట్లు, ఫ్యానులు, ఏసీలు వంటి వాటికి ఎక్కువ విద్యుత్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే దేశంలోని పలు రాష్ట్రాల్లో స్మార్ట్ ప్రీ పెయిడ్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నాయి. వినియోగదారులు విద్యుత్ వాడకం, తమ ఖాతాలో ఉన్న బ్యాలెన్స్ ను రోజువారీగా మొబైల్ ఫోన్లలో చెక్ చేసుకునే వీలును కల్పించేందుకు కేంద్ర విద్యుత్ శాఖ నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన విద్యుత్తు వినియోగదారుల హక్కులను సవరిస్తూ.. గురువారం కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. దీని ప్రకారం డిస్కంలు అన్ని రకాల స్మార్ట్ మీటర్లను ప్రతిరోజూ కనీసం ఒక్కసారైనా రిమోట్ విధానంలో పరిశీలించాలి. స్మార్ట్ ప్రీ పెయిడ్ మీటర్ వినియోగదారులకు వారి విద్యుతు వాడకానికి సంబంధించిన సమాచారాన్ని వెబ్ సైట్ లేదా మొబైల్ యాప్ లేదా ఎస్ఎంఎస్ ల ద్వారా అందుబాటులో ఉంచాలి. ఎప్పటికప్పుడు వారు తాము వాడిన యూనిట్లు, దానికి అయిన ఖర్చు, మిగిలిన నగదు నిల్వను తనిఖీ చేసుకోవడానికి వీలు కల్పించాలని విద్యుత్తు శాఖ పేర్కొంది.

## చౌదరి హిస్టరీ చాలా ఉంది

**హైదరాబాద్, జూన్ 24 (తీన్మార్ న్యూస్):**

డ్రగ్స్ కేసులో పోలీసులకు దొరికిపోయిన తెలుగు నిర్మాత క్రిష్ణ ప్రసాద్ చౌదరిని విచారణ చేస్తుండగా పోలీసులకు సంచలన విషయాలు తెలిశాయి. ఆయన కస్టడీ రిపోర్టులో పోలీసులు కీలక వివరాలను వెల్లడించారు. కేపీ చౌదరి బయట పెట్టిన కొందరు సెలబ్రిటీల పేర్లను కూడా రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు. ఈయన ప్రముఖులతో పాటు, సెలబ్రిటీలకు కొకైన్ అమ్మినట్లుగా పోలీసులు గుర్తించారు.బిగ్ బాస్ బ్యూటీ అషురెడ్డితో పాటు, బెజవాడ భరత్, తేజ, రఘుతేజ, సనా మిశ్రా, సుశాంత్ రెడ్డి, నితినేశ్, ఠాగోర్ ప్రసాద్, శ్వేత సహా పలువురి పేర్ల కేపీ చౌదరి లిస్టులో ఉన్నాయని పోలీసులు గుర్తించారు. అషురెడ్డి, జ్యోతి, సురేఖా వాణితో వందల కాల్స్ మాట్లాడినట్లుగా గుర్తించారు. వీరితో కేపీ చౌదరి దిగిన ఫోటోలు కూడా బయటికి వచ్చాయి. స్నేహిత హిల్స్ లోని సిక్కి రెడ్డి ఇంట్లో తరచూ పార్టీలు నిర్వహించేవాడని తెలుస్తోంది.

## 'సోషలిస్ట్', 'సెక్యులర్' పదాలు మిస్సింగ్

- **అధికారుల తప్పిదంపై మండిపాటు**

**హైదరాబాద్, జూన్ 24 (తీన్మార్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ కౌన్సిల్ రూపొందించిన పదో తరగతి సోషల్ టెక్ట్స్ బుక్స్ లో ఘోరమైన తప్పిదం జరిగింది. రాజ్యాంగ పీఠికను తప్పులతో ప్రచురించారు. అందులో సోషలిస్ట్, సెక్యూలర్ అనే పదాలు లేవు. దీన్ని ఆలస్యంగా గుర్తించడంతో వివాదం ప్రారంభమయింది. దీనిపై అధికారులు తప్పు జరిగిపోయిందని అనుకుంటున్నారు. అయితే ఆన్ లైన్ లో వెంటనే మార్చేశామని .. ఐదు లక్షల వరకూ సోషల్ టెక్ట్స్ బుక్స్ ముద్రించి పంపిణీ చేసినందున వెనక్కి తీసుకోలేమని వచ్చే ఏడాది తప్పు జరగకుండా చూస్తామని చెబుతున్నట్లుగా తెలుస్తోంది. మిగతా ఏ పుస్తకాల్లోనూ తప్పు దొర్లలేదని అన్నీ కరెక్ట్ గా ఉన్నాయన్నారు. మామూలుగా అయితే ఇది అచ్చు తప్పు అనుకునేవారు. కానీ భారత రాజ్యాంగ పీఠిక నుంచి సోషలిస్టు, లౌకిక పదాలను తొలగించాలని కొన్ని వర్గాలు కొంత కాలంగా డిమాండ్ చేస్తున్నాయి. ముఖ్యంగా బీజేపీ నేతలు.. వారి మద్దతు దారులు వీటిని వ్యతిరేకిస్తున్నారు. 'సోషలిస్ట్', 'సెక్యులర్' పదాలను రాజ్యాంగ పీఠికలో 1977 ఎమర్జెన్సీ సమయంలో అప్రజాస్వామి కంగా, పార్లమెంటులో ఎలాంటీ చర్చ లేకుండా ప్రతిపక్ష నాయకులందరూ జైల్లో ఉన్నప్పుడు చేర్చారని ఆరోపిస్తున్నారు. భారత రాజ్యాంగంలోని పీఠికలో 'సోషలిస్ట్', 'సెక్యులర్' అనే భావన గణతంత్ర స్వభావాన్ని విస్తరిస్తోందని, ఇది ప్రభుత్వ సార్వభౌమ అధికారాలకు మాత్రమే పరిమితం చేయాలని, సాధారణ పౌరులకు, రాజకీయ పార్టీలకు, సామాజిక సంస్థలకు ఇది వర్తించదని కొన్ని సంఘాలు వాదిస్తున్నాయి. మొదట్లో ఈ రెండు పదాలు అసలు రాజ్యాంగంలో లేవు. ఎమర్జెన్సీ విధించినప్పుడు 1977 జనవరి 3న 42 రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంట్ లో ఎలాంటీ చర్చ లేకుండా వీటిని ఆమోదించారు. రాజ్యాంగ పరిషత్ సభ్యులు కె.టి.షా సెక్యులర్ అనే పదాన్ని రాజ్యాంగంలో చేర్చాలని మూడుసార్లు ప్రతిపాదించారు. మొదట 1948 నవంబర్ 15న లౌకిక అనే పదాన్ని చేర్చాలని ఆయన ప్రతిపాదించారు. రెండోసారి 1948 నవంబర్ 25న మూడవసారి డిసెంబర్ 3న ప్రతిపాదించాడు. ఈ మూడు సార్లు రాజ్యాంగ పరిషత్ దీనిని తిరస్కరించింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడా ఈ ప్రతిపాదనను వ్యతిరేకించారనిచెబుతూంటారు. సోషలిజం, లౌకిక వాదం ప్రభుత్వ పనితీరుకు మాత్రమే పరిమితం కావాలని కొంత మంది వాదిస్తూ ఉంటారు.ప్రజా ప్రాతినిధ్యం చట్టం ప్రకారం రాజకీయ పార్టీలు లౌకికవాద సూత్రాలను అనుసరిస్తారని పార్టీ రిజిస్ట్రేషన్ సమయంలో ప్రకటించాలి. సెక్షన్ 123 ప్రకారం మతం ప్రాతిపదికన ఓట్లు అభ్యర్థించకూడదని చట్టం చెబుతోంది. ఈ క్రమంలో రాజ్యాంగ పీఠిక నుంచి ఆ రెండు పదాలను తొలగించాలని సుప్రీంకోర్టులో కూడా పిటిషన్లు దాఖలయ్యాయి. అవి విచారణలో పెండింగ్లో ఉన్నాయి. ఈ దశలో ఆ రెండు పదాలను తొలగించిన పీఠిన టెక్ట్స్ బుక్ లో ప్రింట్ చేయడం సహజంగానే వివాదాస్పదమయింది.

## దుల్కర్ సల్మాన్, జీ స్టూడియోస్ వేఫేరర్ ఫిల్మ్స్ మాస్ ఎంటర్‌టైనర్ కింగ్ ఆఫ్ కోథా' క్యారెక్టర్స్ విడుదల

జీ స్టూడియోస్, వేఫేరర్ ఫిల్మ్స్ ' కింగ్ ఆఫ్ కోథా' మరో ఎక్సయిటింగ్ మాస్ ఎంటర్‌టైనర్ అవుతుందని భరోసా ఇచ్చింది. లక్షలాది అభిమానుల ఉత్సాహాన్ని ఇస్తూ ఎడ్డీ క్యారెక్టర్ ఇంట్రడక్షన్ వీడియోను మేకర్స్ విడుదల చేసారు.క్యారెక్టర్ అనౌన్స్‌మెంట్ వీడియో సినిమాలోని కీలక పాత్రలను ఇంట్రస్టింగ్ స్కెచ్ ఫార్మాట్‌లో పరిచయం చేస్తుంది. దుల్కర్ సల్మాన్ 'కింగ్' పాత్రలో రిఫ్రెష్‌గా ఇంటెన్సివ్‌గా తనదైన ముద్రవేశారు.ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ తో పాటు డ్యాన్సింగ్ రోజ్, ప్రసన్న, ఐశ్వర్య లక్ష్మి, నైలా ఉష, చెంబన్ వినోద్, గోకుల్ సురేష్, షమ్మి తిలకన్, శాంతి కృష్ణ, వడ చెన్నై శరణ్, అనిఖా సురేంద్రన్ వంటి ప్రముఖ తారాగణం ఉంది.ఈ చిత్రాన్ని ఈ సంవత్సరం ఓనం పండుగ విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. అభిలాష్ జోషి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, షాన్ రెహమాన్, జేక్స్ బిజోయ్ సంగీతం సమకూర్చారు.జూన్ 28న టీజర్‌ను మేకర్స్ విడుదల చేయనున్నారు.జీ స్టూడియోస్, వేఫేరర్ ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రం యూనిక్ కంటెంట్, ఎంటర్ టైన్ మెంట్ తో ప్రేక్షకులను అలరించనుంది.

# ఘనంగా 'తొలిప్రేమ' రీ-రిలీజ్ ట్రైలర్ వేడుక

- శ్రీ మాతా క్రియేషన్స్ నిర్మాతలు రఘురాం రెడ్డి, రవికాంత్ రెడ్డి
- ఈ ఒక్క సినిమా నా జీవితాన్ని మార్చేసింది- దర్శకుడు కరుణాకరన్
- తొలిప్రేమ అనేది ఒక గొప్ప జ్ఞాపకం- ప్రముఖ నిర్మాత దిల్ రాజు

తెలుగు సినీ పరిశ్రమలో క్లాసిక్ హిట్ గా నిలిచిన ప్రేమ కథా చిత్రాల్లో 'తొలిప్రేమ' ఒకటి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, కీర్తి రెడ్డి జంటగా నటించిన ఈ చిత్రానికి ఎ.కరుణాకరన్ దర్శకత్వం వహించారు. ఎస్.ఎస్.సి. ఆర్ట్స్ పతాకంపై జి.వి.జి.రాజు నిర్మించిన ఈ చిత్రం 1998 జూలైలో విడుదలై ఘన విజయం సాధించింది. ఓ మధ్య తరగతి యువకుడి తొలిప్రేమ కథగా తెరకెక్కిన ఈ చిత్రం యువతను కట్టిపడేసింది. ప్రేమ సన్నివేశాలు, హాస్య సన్నివేశాలు, దేవా స్వరపరిచిన పాటలు ఈ సినిమాని మళ్ళీ మళ్ళీ చూసేలా చేశాయి. ఎన్నిసార్లు చూసినా మళ్ళీ చూడాలనిపించే అతికొద్ది సినిమాల్లో ఒకటిగా 'తొలిప్రేమ' ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకుంది. ఇప్పుడు ఈ సినిమాని మళ్ళీ వెండితెర మీద చూసే అద్భుతమైన అవకాశం లభిస్తోంది.'తొలిప్రేమ' విడుదలై ఈ ఏడాదితో 25 వసంతాలు పూర్తవుతున్న సందర్భంగా 4K లో విడుదల చేస్తున్నారు. శ్రీ మాతా క్రియేషన్స్ విడుదల చేస్తున్న ఈ చిత్రం జూన్ 30న 300 కి పైగా థియేటర్లలో భారీగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ మూవీ రీ-రిలీజ్ ట్రైలర్ ను విడుదల చేశారు. ట్రైలర్ వేడుక శనివారం ఉదయం హైదరాబాద్ లోని రామానాయుడు స్టూడియోస్ లో జరిగింది. చిత్ర బృందంతో పాటు పలువురు సినీ ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ప్రముఖ నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ.. "తొలిప్రేమ అనేది ఒక గొప్ప జ్ఞాపకం. ఇందులో భాగమైన పవన్ కళ్యాణ్ గారికి, కరుణాకరన్ గారికి, జి.వి.జి.రాజు గారికి అందరికీ మరిచిపోలేని జ్ఞాపకం ఈ చిత్రం. నా సినీ ప్రయాణంలో తొలిప్రేమకి అంటూ ఓ ప్రత్యేక పేజీ ఉంటుంది. డిస్ట్రిబ్యూటర్ గా అప్పుడప్పుడే నా ప్రయాణం మొదలైంది. ఒకసారి రవీందర్ రెడ్డి అనే ఒక ఫైనాన్సియర్ నాతో మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ ఒక కొత్త కుర్రాడితో జి.వి.జి.రాజు నిర్మాణంలో సినిమా చేయబోతున్నారని చెప్పారు. ఇదే నాకు తెలిసిన సమాచారం. నేను కొన్ని లెక్కలేసుకొని సినిమా ఓపెనింగ్ కి వెళ్ళాను. అప్పటికి నాకు చెప్పుకోడానికి కూడా ఏంలేదు. ఒక్క పెళ్లిపందిరి మాత్రమే చేశా. జి.వి.జి.రాజు గారిని కలిసి నన్ను నేను పరిచయం చేసుకొని డిస్ట్రిబ్యూషన్ గురించి అడిగాను. పూజ అయిపోయాక, ఒకసారి కలవమంటే వెళ్లి కలిశాను. అలా ఒక్క సిట్టింగ్ లోనే సినిమా కొనడం జరిగింది. ఆ తర్వాత ఈ సినిమాతో నాకు ప్రయాణం మొదలైంది. నేను నిర్మాతగా ఎన్ని అద్భుతమైన సినిమాలు తీసినా, నా మనసులో ఎప్పటికీ తొలిప్రేమకి ప్రత్యేక స్థానముంటుంది. సినిమా ప్రివ్యూ నుంచి వంద రోజుల ఫంక్షన్ వరకు ఎన్నో జ్ఞాపకాలు. వంద రోజుల ఫంక్షన్ రోజు ఇండియా-పాకిస్థాన్ మ్యాచ్ ఉంది. అయినా ఫంక్షన్ కి కంట్రోల్ చేయలేనంతగా క్రౌడ్ వచ్చారు. ఒక చరిత్ర ఇది. అలాంటిది నేను మళ్ళీ చూడలేదు. ఇలా ఎన్నో చరిత్రలు సృష్టించిన సినిమా తొలిప్రేమ. అప్పుడు డిస్ట్రిబ్యూషన్ రైట్స్ ఐదేళ్లకు ఇచ్చేవాళ్ళు. డబ్బులు ఎప్పుడు తక్కువున్నా ఈ సినిమాని రీరిలీజ్ చేసేవాణ్ణి. ఏదైనా ఫ్లాప్ వస్తే, ఆ డబ్బుని వెనక్కి తెచ్చుకోవడం కోసం ఈ సినిమాని రీరిలీజ్ చేసేవాణ్ణి. అలా మళ్ళీ మూడుసార్లు రిలీజ్ చేశాం. ఈరోజు నేను ఇలా ఉన్నానంటే నాకు అడుగులు నేర్పించిన సినిమా తొలిప్రేమ. అలాంటి తొలిప్రేమలో నేను భాగమైనందుకు ఎప్పటికీ గర్వపడతాను. ట్రైలర్ చూస్తుంటే మళ్ళీ ఈ సినిమా చూడాలనిపిస్తుంది. 25 ఏళ్ళు పూర్తవుతున్న సందర్భంగా ఈ సినిమా జూన్ 30న మన ముందుకు వస్తుంది. పవన్ కళ్యాణ్ గారి అభిమానులందరూ మరోసారి థియేటర్ కి వెళ్లి ఈ సినిమా ఇచ్చే అనుభూతిని పొందండి. రఘురాం రెడ్డి, రవికాంత్ రెడ్డికి ఆల్ ది బెస్ట్" అన్నారు.దర్శకుడు కరుణాకరన్ మాట్లాడుతూ.. "వర్షం భూమ్మీద ఎక్కడైనా పడొచ్చు. కానీ సరైన చోటులో పడితేనే ఆ వాన చినుకులకు విలువ వస్తుంది. నా కథ అనేది కళ్యాణ్ గారి చేతిలో పడింది. అందువల్లే ఇంత పెద్ద హిట్ అయింది. నిర్మాత జి.వి.జి.రాజు గారికి కృతజ్ఞతలు. ఈ సినిమా చేయడం నా అదృష్టం. ఈ సినిమా గురించి మాట్లాడుతుంటే భావోద్వేగానికి లోనవుతున్నాను. ఈ ఒక్క చిత్రం నా జీవితాన్ని మార్చేసింది. నేను ఎప్పుడు ఎక్కడికెళ్లినా నా అమ్మనాన్న పవన్ కళ్యాణ్ అని చెబుతుంటాను. నా అన్నయ్య పవన్ కళ్యాణ్ వల్లే ఇంత పెద్ద హిట్ ఇవ్వడం జరిగింది. నా అన్నయ్యకి ఎప్పటికీ కృతజ్ఞుడినై ఉంటాను" అన్నారు.చిత్ర నిర్మాత జి.వి.జి.రాజు మాట్లాడుతూ.. "తొలిప్రేమ విడుదలై 25 ఏళ్ళు అవుతుంది. 'ఉతీవజీబి జూతిఇబిబీతీవబ జీతీవ నినీబి ఎజీటవ, బిష్ట్రవఎ ష్ట్రజీజూజూవని' అంటారు. కరుణాకరన్ గారు, ఆనంద్ సాయి గారు, దేవా గారు, చింతపల్లి రమణ గారు, మార్తాండ్ వెంకటేష్ గారు ఇలా అందరం ఈ గొప్ప చిత్రంలో భాగమై ఎంతో పేరు తెచ్చుకున్నాం. డిస్ట్రిబ్యూటర్ గా దిల్ రాజు ఈ చిత్రంతోనే తొలి అడుగులు వేసి, ఈస్థాయికి చేరుకున్నారు. తొలిప్రేమ సినిమా ఎన్నో జ్ఞాపకాలు ఇచ్చింది. ఈ సినిమా సమయంలోనే ఆనంద్ సాయి గారు, వాసుకి ఒకరినొకరు ఇష్టపడి ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. అలాగే కొడైకెనాల్ ఇంటర్వెల్ సీన్ షూటింగ్ సమయంలో మేల్ డూప్, ఫిమేల్ డూప్ కి గాయాలై ఆసుపత్రి పాలయ్యారు. ఆసుపత్రిలో ఉన్న సమయంలో వారు కూడా ప్రేమలో పడి, పెళ్లి చేసుకున్నారు. ఇలా తొలిప్రేమ సినిమా ఎన్నో నిజ ప్రేమ కథలకు కారణమైంది. ఈ సినిమాకి రీరిలీజ్ చేస్తున్న రఘురాం రెడ్డి గారికి, రవికాంత్ రెడ్డి గారికి ఆల్ ది బెస్ట్" అన్నారు.ఆర్ట్ డైరెక్టర్ ఆనంద సాయి మాట్లాడుతూ.. "ముందుగా నా మిత్రుడు పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలపాలి. ఈ సినిమాతోనే నా ప్రయాణం మొదలైంది. అప్పటికి నాకు ఆర్ట్ డైరెక్షన్ గురించి పెద్దగా తెలీదు. కానీ నువ్వు చేయగలవని కళ్యాణ్ గారు నన్ను ఎంతో ప్రోత్సహించారు. ఆరోజు కళ్యాణ్ గారు ఆ ఫ్లాట్ ఫామ్ ఇవ్వడం వల్లే, ఈరోజు నేను ఇక్కడ నిల్చొని ఉన్నాను. కళ్యాణ్ గారు లేకపోతే నేను గానీ, కరుణాకరన్ గారు గానీ ఈరోజు ఇలా ఉండేవాళ్ళం కాదు. ముందుగా వేరే పెద్ద ఆర్ట్ డైరెక్టర్ ని అనుకున్నప్పటికీ, నాకు ఈ అవకాశమిచ్చి కరుణాకరన్ గారు, జి.వి.జి.రాజు గారు





కూడా నన్ను ఎంతో ప్రోత్సహించారు. ఒక కొత్త ఆర్ట్ డైరెక్టర్ వచ్చి తాజ్ మహల్ సెట్ వేయడం అంత తేలిక కాదు. నేను చేయగలనని నమ్మి అవకాశమిచ్చారు. ఈ సినిమా వల్లే నా కెరీర్ ఇంత బాగుంది. అలాగే వాసుకి కూడా నా జీవితంలోకి వచ్చింది. ఈ సినిమా విడుదలకు ముందే సినిమాటోగ్రాఫర్ మహీధర్ గారు దూరమయ్యారు. అశోక్ గారు, నగేష్ గారు వీరంతా మన మధ్య లేకపోవడం బాధగా ఉంది. తొలిప్రేమ అనేది జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేని సినిమా" అన్నారు.నటి వాసుకి మాట్లాడుతూ.. "తొలిప్రేమ విడుదలైన సమయంలో నేను ఇక్కడ లేను, చెన్నైలో ఉన్నాను. కానీ ఇప్పుడు రీరిలీజ్ సమయంలో ఇక్కడ ఉండటం చాలా సంతోషంగా ఉంది. ఇది చాలా అరుదైన అవకాశం. ఈ సినిమా రీరిలీజ్ అవుతుండటం, నేను హైదరాబాద్ లోనే ఉండటం ఆశీర్వాదంగా భావిస్తున్నాను. ఈ సినిమాలో భాగం కావడం గౌరవంగా భావిస్తున్నాను" అన్నారు.ప్రముఖ నిర్మాత వివేక్ కూచిభొట్ల మాట్లాడుతూ.. "పాతికేళ్ల క్రితం వచ్చిన తొలిప్రేమ ట్రైలర్ చూస్తుంటే పవన్ కళ్యాణ్ గారు అప్పుడు ఎంత ఎనర్జిటిక్ గా ఉన్నారో, ఇప్పుడు మేం నిర్మిస్తున్న 'బ్రో'లో కూడా అలాగే ఉన్నారు. ఈ వేడుకకు రావడం చాలా సంతోషంగా ఉంది. ఈమధ్య అన్ని రీరిలీజ్ లు ఒక పండుగ లాగా ఉంటున్నాయి. ఇలా రీరిలీజ్ లు సినిమాలకు ఫంక్షన్లు చేయడం ఓ కొత్త ఒరవడి. ఇలా చేయడం చాలా బాగుంది. ఈ సందర్భంగా కరుణాకరన్ గారికి, జి.వి.జి.రాజు గారికి, ఆనంద్ సాయి గారికి, వాసుకి గారికి అందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను" అన్నారు.

## ఆనంద్ వర్ధన్, ప్రసన్న కుమార్ దేవరపల్లి, ఎ.ఆర్ ఎంటర్ టైన్మెంట్స్, శ్రీజ మూవీ మేకర్స్ 'నిదురించు జహాపన' మోషన్ పోస్టర్ లాంచ్



ప్రేమించుకుందాం రా , సూర్యవంశం, మనసంతా నువ్వే లాంటి ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో ప్రేక్షకులని అలరించిన పాపులర్ చైల్డ్ ఆర్టిస్ట్ ఆనంద్ వర్ధన్ హీరోగా పరిచయం అవుతున్నారు. ఆనంద్ వర్ధన్ హీరోగా ప్రసన్న కుమార్ దేవరపల్లి దర్శకత్వంలో ఆర్ ఎంటర్ టైన్మెంట్స్, శ్రీజ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై సామ్ జి, వంశీ కృష్ణ వర్మ ఓ యూనిక్ ఎంటర్ టైనర్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి 'నిదురించు జహాపన' అనే ఆసక్తికరమైన టైటిల్ ని లాక్ చేసిన మేకర్స్ మోషన్ పోస్టర్ ని లాంచ్ చేశారు.మోషన్ పోస్టర్ చాలా ఇంట్రెస్టింగ్గా ఉంది. సముద్రతీరంలో హీరో మంచంపై నిద్రపోతుండగా.. "చాలా ప్రశాంతంగా వున్న ఇతని జీవితంలోకి ఒక రోజు నిద్రముంచుకొచ్చింది నాయిన" అనే వాయిస్ వినిపిస్తూ..వచ్చింది నిదరే అయినా అది ప్రమాదకరం అనే అర్ధం వచ్చేట్లు డేంజర్ బోర్డ్ చూపించడం.. తర్వాత బుర్రకథ స్టైల్ లో వినిపించిన కొన్ని లైన్స్ చాలా క్యూరియాసిటీని పెంచాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆనంద్ వర్ధన్ మాట్లాడుతూ.. చైల్డ్ ఆర్టిస్ట్ గా ప్రేమించుకుందాం రా, సూర్యవంశం, మనసంతా నువ్వే.. చిత్రాలు చేశాను. ఇప్పుడు కథానాయకుడిగా "నిదురించు జహాపన' చేస్తున్నాను. మోషన్ పోస్టర్ మీ అందరికీ నచ్చడం ఆనందంగా వుంది. ఈ సినిమా కోసం అందరూ చాలా హార్డ్ వర్క్ చేశాం. ఇది గ్రేట్ జర్నీ. అనూప్ రూబెన్స్ గారు వండర్ ఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. ప్రసన్న గారు చాలా అద్భుతమైన స్క్రిప్ట్ ఇచ్చారు. మీ అందరినీ తప్పకుండా అలరిస్తుంది. జీవితాంతం సినిమాల్లోనే వుంటాను. సినిమా నా ప్రాణం. మీ అందరినీ అలరించడానికి నా శక్తిమేర ప్రయత్నిస్తాను"అన్నారు.ప్రసన్న కుమార్ దేవరపల్లి మాట్లాడుతూ.. ఒక మనిషి నిద్రపోయిన తర్వాత కలలు వస్తాయి. ఐతే ఆ కల గురించి ఓ పది నిమషాలు చెప్పుకుంటాం. మిగతా సమయం అంతా ఏం జరుగుతుందనేది ఒక క్వశ్చన్ మార్క్. అలాగే ఈ సినిమాలో మా హీరో ఆరు నెలలు కంటిన్యూస్ నిద్రపోతూనే వుంటాడు. అందుకే ఈ టైటిల్ పెట్టాం. దాదాపు సముద్ర నేపథ్యంలో సాగే కథ ఇది. ఈ ప్రయాణంలో చాలా సవాళ్ళు ఎదురుకున్నాం. మా నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా సినిమాని నిర్మించారు. అందరం టీం వర్క్ గా ఈ సినిమా చేశాం. ఆనంద్ వర్ధన్ డైరెక్టర్స్ హీరో. చాలా చక్కగా నటించారు. చిన్నప్పుడు తను బాలనటుడిగా చేసిన అనుభవం అంతా ఇందులో కనిపిస్తుంది. అనూప్ చాలా మంచి మ్యూజిక్ ఇచ్చారు. సినిమా తప్పకుండా మీ అందరినీ అలరిస్తుంది." అన్నారు.అనూప్ రూబెన్స్ మాట్లాడుతూ.. దర్శకుడు ప్రసన్న, హీరో ఆనంద్ వర్ధన్ ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. ప్రసన్న చాలా మంచి దర్శకుడు అవుతారు. కథ చాలా నచ్చింది. పాటలన్నీ బాగా వచ్చాయి. తప్పకుండా ఈ సినిమా అందరికీ ఎంటర్ టైన్ చేస్తుంది" అన్నారు.రోష్ని సాహోత మాట్లాడుతూ.. ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. చాలా స్పెషల్ మూవీ ఇది. ఖచ్చితంగా అందరికీ నచ్చుతుంది" అన్నారు. నవమి గయాక్ మాట్లాడుతూ ..ఈ సినిమా కోసం టీం అంతా చాలా హార్డ్ వర్క్ చేశాం. దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు. ఆనంద్ తో పాటు మిగతా యూనిట్ తో కలసి పని చేయడం ఆనందంగా వుంది. ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అన్నారు. రామరాజు, పోసాని కృష్ణ మురళి కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి స్టార్ కంపోజర్ అనూప్ రూబెన్స్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఆనంద రెడ్డి నడకట్ల కెమెరామెన్ గా పని చేస్తున్న ఈ చిత్రానికి వెంకట్, నానిబాబు కారుమంచి ఎడిటర్స్.తారాగణం: ఆనంద్ వర్ధన్, నవమి గయాక్, రోష్ని సాహోతా, రామరాజు, పోసాని కృష్ణ మురళి, కల్పలత గార్లపాటి, కంచరపాలెం రాజు, వీరేన్ తంబిదొరై, జబర్దస్త్ శాంతి కుమార్ తదితరులు

## నందమూరి జయకృష్ణ, చైతన్యకృష్ణ, వంశీకృష్ణ ఆకెళ్ళ, బసవతారక రామ క్రియేషన్స్ ఎమోషనల్ థ్రిల్లర్ 'బ్రీత్' టీజర్ లాంచ్



బ్రీత్ సీట్ ఎడ్జ్ ఎమోషనల్ థ్రిల్లర్: టీజర్ లాంచ్ ఈవెంట్ లో చిత్ర యూనిట్ విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు పెద్ద కుమారుడైన నందమూరి జయకృష్ణ... బసవతారక రామ క్రియేషన్స్ పేరుతో నిర్మాణ సంస్థని ఏర్పాటు చేసి, తొలి చిత్రంగా తన తనయుడు చైతన్యకృష్ణని హీరోగా పరిచయం చేస్తూ నిర్మిస్తున్న ఎమోషనల్ థ్రిల్లర్ 'బ్రీత్'. ఈ చిత్రానికి వంశీకృష్ణ ఆకెళ్ళ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ పోస్టర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ చిత్రం టీజర్ ని లాంచ్ చేశారు మేకర్స్.టీజర్ లాంచ్ ఈవెంట్ లో నిర్మాత నందమూరి జయకృష్ణ మాట్లాడుతూ.. 'బ్రీత్' ఎమోషనల్ థ్రిల్లర్. అన్ని వర్గాల వారిని అలరించేలా వుంటుంది. సినిమాకి పని చేసిన అందరికీ కృతజ్ఞతలు. మా అమ్మానాన్నల పేరుతో బసవతారక రామ క్రియేషన్స్ బ్యానర్ పై ఈ సినిమాని నిర్మిస్తున్నాం. ఈ చిత్రాన్ని మా అమ్మానాన్నల అంకితం చేస్తున్నాను. నాన్నగారి శత జయంతి ఉత్సవాలు సందర్భంగా ఈ సినిమా టీజర్ ని విడుదల చేయడం ఆనందంగా వుంది" అన్నారు. హీరో చైతన్యకృష్ణ మాట్లాడుతూ.. వంశీకృష్ణ ఆకెళ్ళ గారు చక్కని కథ, కథనంతో ఈ చిత్రాన్ని మలిచారు. ప్రతి పాత్ర, సన్నివేశం అర్ధవంతంగా వుంటుంది. నా తొలి చిత్రానికి వంశీకృష్ణ లాంటి దర్శకులతో చేయడం ఆనందంగా వుంది. ఈ సినిమా తో నాకు ఆయన బ్రీత్ ఇచ్చారు. హీరోయిన్ వైదిక అద్భుతంగా నటించింది. ఆమె పాత్రకు చాలా ప్రాధాన్యత వుంది. ఈ రోజు నేను మీ ముందుకు వచ్చాను అంటే దానికి కారణం మా నాన్నగారు. తాతగారు నాన్నమ్మ.. నాన్నగారు.. మీ అందరికీ ఆశీస్సులతో పరిచయం అవుతున్నాను. మీఅందరి బ్లెస్సింగ్స్ కావాలి" అన్నారుదర్శకుడు వంశీకృష్ణ ఆకెళ్ళ.. మా నిర్మాత జయకృష్ణ, హీరో చైతన్య కృష్ణలకి జీవితాంతం రుణపడివుంటాను. ఇంత మంచి థ్రిల్లర్ ని చేసే అవకాశం ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు. బ్రీత్.. సీట్ ఎడ్జ్ థ్రిల్లర్. సినిమా చూస్తున్నపుడు షాక్, ఎక్సయిట్ మెంట్. థ్రిల్ అన్నీ ఫీలవుతారు. కమర్షియల్ ఎలిమెంట్స్ కూడిన యూనిక్ థ్రిల్లర్ ఇది. ఈ సినిమాకి కర్త కర్మ క్రియ అన్నీ చైతన్యకృష్ణ. చైతన్య గారు అద్భుతమైన వ్యక్తి. జయకృష్ణ గారి నిర్మాణం సినిమా చేయడం నా అదృష్టం. ఆ అవకాశాన్ని విజయవంతమైన స్థాయికి తీసుకెళ్ళానని భావిస్తున్నాను. టీం అందరూ హార్డ్ వర్క్ చేశారు.ఖచ్చితంగా బ్రీత్ ప్రామెసింగ్ మూవీ అవుతుంది" అన్నారు.

## మట్టి నుంచి పుట్టిన సినిమా 'భీమదేవరపల్లి బ్రాంచి'

' 'భీమదేవరపల్లి బ్రాంచి' సక్సెస్ మీట్లో దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ఎ.బి. సినిమాస్, నిహాల్ ప్రొడక్షన్స్ బ్యానర్స్పై రమేష్ చెప్పాల రచన-దర్శకత్వంలో డాక్టర్ బత్తిని కీర్తిలత గౌడ్, రాజా నరేందర్ చెట్లపెల్లి నిర్మించిన చిత్రం భీమదేవరపల్లి బ్రాంచి. ఈ చిత్రంలో బలగం ఫేమ్ సుధాకర్ రెడ్డి, అంజి వల్గమాన్, సాయి ప్రసన్న, అభి, రూప ప్రధాన పాత్రలలో నటించారు. గ్రామీణ నేపథ్యంలో అత్యంత సహజమైన పాత్రలతో నవ్విస్తూనే భావోద్వేగానికి గురిచేసేలా రూపొందిన ఈ చిత్రం ఈనెల 23న విడుదలైంది. తొలి ఆట నుంచే ఆర్గానిక్ హిట్ టాక్ను స్వంతం చేసుకుని విజయవంతంగా ప్రదర్శితమౌతోంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్లోని ప్రసాద్ ల్యాబ్లో సినిమా సక్సెస్మీట్ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ బీసీ కార్పొరేషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్రావు ప్రముఖ దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ బీసీ కార్పొరేషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్రావుగారు మాట్లాడుతూ...

ఇటీవలే 'బలగం' అనే సినిమా తెలంగాణ పల్లె జీవితాన్ని, అనుబంధాల్ని కళ్లకు కట్టినట్టు చూపి, సూపర్ సక్సెస్ అయింది. అదే కోవలో ఇప్పుడు ఈ 'భీమదేవరపల్లి బ్రాంచి' కూడా విజయవంతం కావడం సంతోషంగా ఉంది. ఇందులో పల్లె ప్రజల జీవితాల్ని, వారి జీవన చిత్రాన్ని చాలా సహజంగా చూపించిన దర్శకుడు రమేష్ చెప్పాలకు అభినందనలు. ప్రజల ఆశలను అడ్డు పెట్టుకుని రాజకీయ పార్టీలు, కొన్ని సంస్థలు చేస్తున్న దురాగతాల్ని ఇందులో ధైర్యంగా చూపించారు. ఇంత మంచి సినిమాను నిర్మించిన నిర్మాత బత్తిని కీర్తిలత గౌడ్ మా గ్రామానికి చెందిన అమ్మాయి కావడం నాకు మరింత సంతోషంగా ఉంది. తెలంగాణ యాస, భాష, సంస్కృతి, ఔన్నత్యం, ఔచిత్యం, సంప్రదాయాలకు పెద్ద పీట వేసిన ఇలాంటి సినిమాలను ప్రజలు తప్పకుండా ప్రోత్సహించాలి. ఈ సినిమా ఇప్పటికే మంచి విజయం సాధించింది. ఇది మరింత సక్సెస్ కావాలని కోరుకుంటున్నా అన్నారు.



PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM